ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 15, జనవరి 2026 16 పేజీలు



# తెలుగు లోగిళ్లలో.. సంక్రాంతి శోభ





నేడు సంబరాల సంక్రాంతి
ఇంటి ముంగిళ్లలో డూడూ బసవన్నల కోలహాలం
వాకిటో రంగవళ్ళులో గొబ్బెమ్మలు

**ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త:** తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ ఉట్టి పడుతుంది. ప్రతి ఇళ్లల్లో ఇంటిముందు రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి ఇంటికి కొత్తకళను తీసుకొచ్చారుప్రతి ఏటా జనవరి రెండో వారంలో వచ్చే సంక్రాంతి పండుగను గురువారం ఉమ్మడి ఖమ్మంజిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోనున్నారు. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే పెద్ద పండుగా అని కూడా పేర్కొంటారు నగరంలోని ప్రజలు బుధవారం తెల్లవారుజామునే పాత సామాన్లు వేసి భోగి మంటలతో చలిని నుంచి కాపాడుకునే ప్రయత్నం చేశారు. బంధువులు రాకతో పండుగ మరింత రెట్టింపైంది. ముగ్గులు పిండివంటలు కొత్త బట్టలు, పతాంగుల, గంగిరెద్దులు, గొబ్బెమ్మలు సంక్రాంతి రామయ్య కూనిరాగాలతో కళకళలాడుతుంది.

2వ పేజీలో...



2వ పేజీలో...

# ఇల్లందులో.. పేకాట చిచ్చు..!

పండుగ వేళ పక్కదారి పడుతున్న బతుకులు!
పీకల్లోతు పేకాట.. ఎవరా 'సూత్రధారి'?
కుటుంబాలు శిథిలం.. పేకాట బల్లల మీదే బతుకుల బూడిద!
అధికారుల మౌనమేనేం సందేశం? గుట్టుగా సాగుతున్న దందా చూసే కళ్లే లేవా!
నిఘా పెడితే అసలు నిజాలు బయటనే!
పేకాట సామ్రాజ్యం కుప్పకూలేది ఖాయమా?
మేల్కొనండి ఇల్లందువాసులారా! జూదం నాశనం చేసే పర్వాన్ని అడ్డుకుందాం

ఇల్లందు ప్రభాతవార్త

ఇల్లందు మండలంలో పండగ పూట పేకాట దందా జోరందుకుంది. శిబిరాల ఏర్పాటు నుంచి, పోలీసుల కళ్లకు దూరంగా చర్యలు సాగించే వరకూ.. అన్నీ తానేనని నడిపిస్తున్న ఆ 'అజ్ఞాత వ్యక్తి' ఎవరన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. ప్రజలు నోళ్లలో తిరుగుతున్న ప్రశ్న ఒక్కటే!!"ఇంత ధైర్యం అతనికి ఎక్కడి నుంచి?"కుటుంబాలు ఛిద్రమవుతున్నా.. జూద మత్తు దిగట్లేదు!పండగంటే కుటుంబం కలిసుండే సందర్భం. కానీ ఇల్లందులో పరిస్థితి భిన్నంగా మారింది. ఇంటి దీపం వెలిగించాల్సిన వారు పేకాట బల్లలపై బతుకుల బుడగలు పేల్చేస్తున్నారు. పిల్లల చదువుల కోసం దాచిన డబ్బు.. పండగకి ఉంచిన పొదుపు.. అన్నీ జూదగాళ్ల పాలవుతున్నాయనే ఆవేదన స్థానికులది. పేకాట దందా.. అధికారులకే కనిపించట్లేదా?సామాన్యుడు చిన్న తప్పు చేస్తే చట్టం ఉచ్చు బిగిస్తుంది. మరీ ఇంత పెద్ద దందా బహిరంగంగా జరుగుతుంటే.. ప్రభుద్దులు మాత్రం ఎందుకు మౌనంగా?నిఘా వ్యవస్థ ఉందా? లేక ఎవరితోనో ఒప్పందమా?" అంటూ ప్రజలు ప్రశ్నలు గుప్పిస్తున్నారు. నిఘా పెడితే నిజాలు బహిర్గతం ఖాయం!పేకాట శిబిరాలు ఎక్కడున్నాయి? ఎవరు నడుపుతున్నారు? ఎవరు సపోర్టు చేస్తున్నారు? అన్నది వెలుగులోకి రావడం కష్టమే కాదు.



2వ పేజీలో...

# ముఖ్యమంత్రి పర్యటనకు ఖమ్మం రెడీ!

18న రేవంత్ రాక
ఏదులాపురంలో ఉత్సాహం
హెలీప్యాడ్, భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్-సీపీ సమీక్ష
శంకుస్థాపనల ప్రాంతాలను సందర్శించిన అధికారుల బృందం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ముమ్మర ఏర్పాట్లలో నిమగ్నమైంది. పర్యటనలో ఎటువంటి లోపం లేకుండా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బుధవారం ఆమెతో పాటు సీపీ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఏదులాపురం, కూసుమంచి పరిధిలో జరగనున్న



2వ పేజీలో...

# పోరాటాల స్మరణ..

భవిష్యత్తు దిశగా సిపిఐ!
18న శతాబ్ది ఉత్సవ మహాసభకు ఖమ్మం సిద్ధం
వంద అడుగుల జెండాతో పేలున్న ఎరుపు అల
కార్పొరేట్ల కబంధహస్తాల్లో దేశం..
కమ్యూనిస్టులే రక్షకులు - హేమంతరావు
మూడు మార్గాల్లో విశాల్ ప్రదర్శనలు

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :



2వ పేజీలో...

అశ్వాపురం, ప్రభాతవార్త

# అధికారుల మౌనం అంగీకారమేనా....!

మౌనం మాటున అంతర్మథనం ఏమిటి..?
రోడ్డు నిర్మాణంలో అక్రమాలకు బాధ్యులు ఎవరు నిర్మిస్తున్న గుత్తేదారా....?
పర్యవేక్షిస్తున్న అధికారులా...?
నిబంధనల్ని తుంగలో తొక్కుతున్న బి టి రోడ్డు పనులు
ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన గుత్తేదారు
కోట్ల రూపాయల పనుల్లో అక్రమం జరుగుతున్నా
గమ్ముగా ఉంటున్న అధికారులు

# తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి శోభ

(మొదటి పేజీ తరువాయి..)

ఇక పిల్లలకు సెలవులు రావడంతో వారి ఆనందానికిహద్దేలేదు. ఆధునిక క్యాలెండర్ ప్రకారం ఏడాదిలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి15 న వచ్చే ఈ పండుగను దేశమంతటా వేడుకగా సంబరంగా సార్వజనీనంగా జరుపుకోవడం దాదాపు 3వేల ఏళ్ళ నుంచి వస్తుంది. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించిన తన ఉత్తర దిశ ప్రయాణాన్ని కొనసాగించడం ఈ సంక్రాంతితోనే ప్రారంభం అవుతుంది. ఈ రోజు నుంచి స్వర్గ ద్వారాలు తెరిచి ఉంటాయని పురాణాలలో పేర్కొన్నారు. సూర్యుడు ధనస్సు రాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించే శుభసందర్భమే ఈ మకర సంక్రాంతి అంటారు. తమిళనాడులో ఈ పండుగను పొంగల్ అని పిలుస్తారు. పెద్దలను స్మరిస్తూ దానాధర్మాలు చేయడం, ఆరోగ్యసిద్ధికి సూర్యుడిని ఆరాధించడం సంక్రాంతి రోజు క్రమం తప్పకుండా చేసేసులు, నూతన వస్త్రాలు ధరించి పూజలు చేయడం పండుగ ఆరాధనలో పాల్గొనడం ప్రజలు విశేషంగా భావిస్తారు. కొత్త పంటలు చేతికొచ్చి రైతులు సంతోషంగా ఈ పండుగను చేసుకుంటారు. కాబట్టి సంక్రాంతి పూర్తి పల్లె పండుగని చెప్తారు. రథల ముగ్గును ఇంట్లోకి చూపిస్తూ మగువలు వేసే ముగ్గు సంక్రాంతికే హైలెట్గా నిలుస్తుంది. గొబ్బెమ్మల మధ్య బంతిపూలు, చిక్కుడు, వంకాయలు, టమాట, దోసకాయ తదితర కూరగాయలు పెట్టి అగరొత్తులతో పూజిస్తారు. గంగిరెద్దుల ఆటలు, హరిదాసు కీర్తనలు,

జంగం దేవరల శుభాశీస్సులు పండుగకు నిండుదనాన్ని తీసుకొచ్చా యి. సంక్రాంతి రోజు పాలు పొంగించి దానితో మిఠాయి తయారు చేస్తారు. దాదాపు అందరి ఇంట లో అరిసెలు, సకినాలు, జంతికలు, సేమ్యా పాయసం మొదలైన వంటకాలు చేసి ఈ పండుగను ఆస్వాదిస్తారు. ఇది హిందువులకు అత్యంత పుణ్యప్రదమైన ఉత్తరాయణ పుణ్యకాలం వాతావరణ పరంగా చూస్తే చలికాలం నుంచి వేసవికాలానికి కాలం మార్పు చెందడం ఈ సంక్రాంతి నుంచి మొదలవుతుంది. ఉదయకాలం పెరుగుతూ రాత్రికాలం క్రమంగా తగ్గే కాలం ఇది.

సంక్రాంతి ఆచార సంప్రదాయాలు శాస్త్రీయ విజ్ఞానం, పర్యావరణం వినోదం వేడుకలు సర్వప్రాణిహితం. వగైరాలన్ని కలగలిసిన అపూర్వ అద్భుత పర్వదినం. కుటుంబాలు, స్నేహితులు సమాజంలో వర్గాల మధ్య ఆప్యాయతలు అనుబంధాలు పెంచడానికి ఈ పండుగ ఎంతగానో దోహదం చేస్తుంది. నగరంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నింటే విధంగా వీధులలో ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, రేగిపండ్లు, నవధాన్యాలు, పూలు, పసుపు, కుంకుమను అలంకరిస్తారు. ఆనందోత్స వాలతో సంబరాల సంక్రాంతి జరుపుకుంటారు. జీవన రేఖలను తీర్చిదిద్ది అందమైన రంగులను అద్దే సంక్రాంతి పండుగ మానవాళి మొత్తానికి శుభకరంగా సంక్రమణలను పంచాలని ఆశిద్దాం. సంక్రాంతి మరుసటి రోజు కనుమ పండుగను నిర్వహిస్తారు.

### రేపు కనుమ పండుగ

సంక్రాంతి మూడు రోజులు పండగలో చివరి రోజు కనుమ, ఇది పూర్తిగా రైతుల పంటగ, ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములను రకరకాల రంగులతో అలంకరించి నాగలి కట్టి పొలంకు తీసుకు కతారు. పశువుల మెడలో కొత్త గంటలు కడతారు. పశువులంటే మన సంపదలో భాగం. గోవులను కడిగి శుభ్రం చేయడమే కాదు వాటిని పూజించటం, పులగం తినిపించటం వంటివి చేస్తారు. నాగ లి కొద్రులకు కూడా పూజలు చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో బలి చల్లే ఆచారం కూడా ఉంది. వంటుల బాగా వండాలనే ఆలోచనలో ఈ పనిచేస్తారు. దీన్నే పొలిచల్లడమంటారు. దానధర్మాలకు. పల్లె పెట్టింది పేరు. ఇంటి ముందుకు వచ్చిన వారికి లేదనకుండా ఎంతో కొంత దానం చేసి పంపే అనవాయితీ సల్లెల్లో ఇప్పటికీ ఉంది. ఈ సందర్భంగా ఎడ్లపోటీలు, కోడిపందాలు, పొట్టేళ్ళ పోటీలు జరుపుతారు

# ఇల్లందులో 'పేకాట' చిచ్చు

(మొదటి పేజీ తరువాయి..)

ఉన్నతాధికారులు ఒకసారి దృష్టి సారిస్తే.. ఈ పేకాట సామ్రాజ్యం కుప్పకూలిపోవడం ఖాయం అని స్థానికులు చెబుతున్నారు."నిజం నిప్పులాంటిదే.. నిఘా పెడితే దాగదు!" అంటున్నారు.జూదం పర్వం.. తరాలను నాశనం చేసే వైరస్!పండగ పేరుతో మొదలైన పేకాట.. నెమ్మదిగా ఒక తరాన్నే దెబ్బతీస్తోంది. ఇది ఒక సామాజిక రుగ్మత అని, దీనిపై పోలీసులు కేవలం చిన్న దాడులు చేయడం కాదు!!పెద్ద తలకాయలపై కటకటాలు మోగించాల్సిన సమయం ఇది అని కదిలే ప్రతి పెదవి చెబుతోంది.మేల్కొనండి.. అసాంఘిక కార్యకలాపాలను వెలిగించండి!మీ పరిసరాల్లో ఇలాంటి అక్రమాలు జరిగితే భయపడకుండా అధికారులకు సమాచారమివ్వాలని బాధిత కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.ఇల్లందులో కొనసాగుతున్న పేకాట దందాను కట్టడి చేయాలని, అన్నీ తానే నిర్వహిస్తున్న ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి, పోలీస్ శాఖకు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఖమ్మం రెడీ!

(మొదటి పేజీ తరువాయి..)



శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను పరిశీలించారు. హెలీప్యాడ్ను నర్సింగ్ కళాశాల సమీపంలో డీజీసీఏ ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. సీఎం కాన్వాయ్ కోసం ఉత్తమ వాహనాలను ఎంపిక చేయడంతో పాటు ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేక వైద్య బృందం, 108 అంబులెన్స్ను ఏర్పాటు చేయాలని ఆమె స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై శాఖలవారీగా పవర్పాయింట్ ప్రెజెంటేషన్లు సిద్ధం చేయాలని కూడా ఆదేశించారు.పర్యటనను పురస్కరించుకుని భద్రతను పటిష్టం చేయాలంటూ సీపీ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్-ఆర్అండ్బీ తదితర శాఖల అధికారులు ఈ పరిశీలనలో పాల్గొన్నారు.

# పోరాటాల స్మరణ..

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :**

వందేళ్ల పోరాటాల పునస్మరణతో - భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన లక్ష్యంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో ఘనంగా జరగనుందని ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్పూర్లో ప్రారంభమైన ఉత్సవాలు ఖమ్మంలో జరగనున్న మహాసభతో ముగుస్తాయని అన్నారు. అదే రోజు జాతీయ కౌన్సిల్ సమావేశం, జాతీయ సెమినార్ కూడా జరుగుతుందని హేమంతరావు పేర్కొన్నారు.బుధవారం శతాబ్ది ప్రచారంలో భాగంగా వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కొత్త బస్టాండ్, రాపర్తి ఫ్లైఓవర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది.ప్రదర్శనను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ!! "ప్రజల హక్కుల సాధన, సమానత్వం– సంక్షేమమే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యం. ఓట్లు, నోట్లు సిపిఐ ఎజెండా కాదు; ప్రజా సమస్యల పరిష్కారమే మా రాజకీయ సాధన" అన్నారు.దేశం కార్పొరేట్ల కబంధ హస్తాల్లో చిక్కుకుందని, ఈ దోపిడీకి అడ్డుకట్ట వేసే శక్తి కమ్యూనిస్టులకే ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐ మరోవిడుగు పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు.ఖమ్మంలో మూడు దిశల్లో విశాల్ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.పెవిలియన్ మైదానం నుంచి జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శనలు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరుతాయి.వైరా రోడ్డు వైపు నుంచి వచ్చిన వాహన ర్యాలీ శ్రీశ్రీ విగ్రహం నుంచి సభాస్థలి అయిన ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానానికి చేరుతుంది.నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమయ్యే మరో ప్రదర్శన పాత బస్టాండ్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్పైగా సభాస్థలికి చేరుతుంది. ఈ ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం ముందుండనుందని ఆయన తెలిపారు.జెండా ప్రదర్శనలో జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రా బాబు, ఎస్కే జానిమియా, మహ్మద్ సలాం, శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, సీతామహలక్ష్మి కృ, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల మౌనం అంగీకారమేనా....!

**అశ్వాపురం, ప్రభాతవార్త**

నిబంధనలకు విరుద్ధంగా అశ్వాపురం మండల కేంద్రంలో నాలుగు కోట్ల రూపాయల తో నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులు, డ్రైనేజీ నిర్మాణం సెంటర్ లైటింగ్ ఏర్పాటు లో జరుగుతున్న నిర్మాణాలపై గత రెండు రోజులుగా వార్త దినపత్రికలో ప్రచురితమవుతుంది. కానీ జరిగిన వాస్తవాన్ని కళ్లకు కట్టినట్టు అధికారుల ముందు ఉంచినా కానీ అధికారుల మౌనం వెనుక అంతరార్థం ఏమిటో అర్థం కావట్లేదు.బీటీ రోడ్డు నిర్మాణం ఐఆర్సీ, మోర్త్,రాష్ట్ర ఆర్ అండ్ బి నిబంధనల ప్రకారం జరగాల్సి ఉన్నా,చాలా చోట్ల ఈ ప్రమాణాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని, డ్రైనేజీ లెవల్ కంటే దిగువగా రోడ్ల వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే కఠిన చర్యలు తీసుకోవాలి.రోడ్డు తవ్వకాల్లో వచ్చిన మట్టిని అక్రమంగా తరలించడం ద్వారా ప్రజాధనాన్ని దోచుకుంటున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఆ మట్టి ప్రభుత్వ ఆస్తి అయినప్పటికీ, అనుమతి లేకుండా తరలిస్తే ఎంఎండీఆర్ చట్టం,ఐపిసి చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల




ఇలాంటి అక్రమాలు కొనసాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.మరోవైపు ఈ నిర్మాణంలో వాడిన కంకర కొంత నాణ్యమైన ది వాడి మిగిలినది స్థానిక సీతారామ క్రషర్ వద్ద లభించే కంకర పాడినట్లు సమాచారం.వాడాల్సిన తారు, కంకర, చిప్స్ నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నాణ్యత లేని పదార్థాలు వాడటం వల్ల కొన్ని నెలలకే రోడ్లు పగుళ్లు వచ్చి పాడవుతున్న రోడ్లను నేటి సమాజంలో చూస్తూనే ఉన్నామని,క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని కోరుతున్నారు.మొత్తంగా బీటీ రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలని, ఉన్నతస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నాణ్యత లేని రోడ్లతో పాటు వరదల సమస్యను ఎదుర్కొంటున్న పట్టణ వాసులు, అధికారుల తక్షణ జోక్యం కోరుతున్నారు.అశ్వాపురం లోని నాలుగు కోట్ల రూపాయల నిర్మాణ పనుల్లో జరిగిన అక్రమాలను,గుత్తేదారు నిర్లక్ష్యాన్ని,అధికారుల పర్యవేక్షణా లోపాలను గత రెండు రోజులుగా వార్తా దినపత్రిక వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చిన విషయం విదితమే. ఈ నిర్లక్ష్యపు నిర్మాణాన్ని,నాసిరకపు నాణ్యత లేని పనులను కళ్లకు కట్టినట్లుగా దినపత్రికలో ప్రచురించినా అధికారులలో చలనం లేదు.కళ్ళ ముందు కనపడే వాస్తవాలను అధికారులు గమనించారా.ఒకవేళ గమనిస్తే ఈ నిర్మాణాలపై సమీక్ష ఏది.నాసిరకపు,నిర్లక్ష్యపూరిత నిర్మాణాలపై అధికారుల మౌనం దేనికి సంకేతం.మౌనం అంగీకారమనే భావించాలా,వారిని కదలనీయకుండా చేస్తున్న ఆ తెరమాటు బలీయమైన శక్తి ఏమిటి.కళ్ళ ముందు వాస్తవాలు కనపడుతున్నా తీసుకున్న చర్యలేమిటి.వాస్తవంగా కొత్తగా నిర్మిస్తున్న ప్రతీ నిర్మాణం బాగానే ఉంటుంది.కానీ దాని ఫలితం నిర్మించిన తరువాత ఏ విపత్తు,ఏ సమస్య రాకూడదని నిర్మించామో ఇప్పుడు నియమ నిబంధనలను తుంగలో తొక్కిజరుగుతున్న నిర్మాణాల ఫలితంగా మళ్ళీ అవే సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం సంభవించబోతుంది.ఈ మాత్రం దానికి ఇన్ని కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు ఎందుకు,రోడ్డుకు డ్రైనేజీ కి మధ్య లెవల్ తేడాతో రేపు రాబోయే వర్షాకాలంలో వర్షపు నీరు ఖచ్చితంగా రోడ్డుపై నిలబడి రోడ్డు ధ్వంసమైపోతుంది అని వాస్తవాలు పరిశీలించిన ప్రతి సగటు మానవుడు చెపుతాడు.ఇప్పటికే గడచిన రెండు సంవత్సరాలుగా నిర్మాణ జాప్యంతో ఈ రహదారి గోతుల మయంతో గ్రామ ప్రజలు,మండల ప్రజలు,వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడ్డారు.అనేక రకాలైన ప్రమాదాలతో గాయపడిన సందర్భాలు లేకపోలేదు.ఇంత ప్రజాధనాన్ని ఖర్చు పెట్టి నిర్మించి మళ్ళీ గతంలో మాదిరి రోడ్డు ధ్వంసమై ఇబ్బందులు పడితే కారణం ఎవరు అని గ్రామ ప్రజల,వ్యాపారస్తుల ఆవేదన.అసలు ఈ నాణ్యత లేని,నియమాలు లేని నిర్మాణానికి కారణం సదరు కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారా లేక కనీస పర్యవేక్షణ చేయని అధికారులా ఇది తేలాల్సి ఉంది.ఇంతమాత్రం దానికి ఇన్నిరోజులు మమ్ముల్ని ఎందుకు ఇబ్బందులు పెట్టారని నిర్మిస్తున్న నిర్మాణం ఉన్నత అధికారుల పర్యవేక్షణలో మాత్రమే జరగాలని,పూర్తి నాణ్యతతో నియమాల తో నిర్మించేటట్లు చూడాలని అవసరమైతే ఇప్పటివరకు నిర్మించిన ఈ నిర్మాణంపై విజిలెన్స్ అధికారుల చే విచారణ జరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కామేపల్లిలో వైభవంగా భోగి వేడుకలు

**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో ప్రజలు భోగి వేడు కలను బుధవారం ఘనంగా నిర్వహించా రు.సంక్రాంతి పర్వదినంకు ముందు రోజు భోగి వేడుకలను సాంప్రదాయ బద్ధంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.భోగభాగ్యాలు తేవాలని ఆకాంక్షి స్తూ భోగి పండుగను కోలాహలంగా,కన్నుల పండుగగా



నిర్వ హించారు.వేడుకలను పురస్కరించుకొని ఇంద్రునికి పూజలు నిర్వహించారు.ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు వేసి మహిళ లు సందడి చేశారు.పిల్లలకు అభ్యంగన స్నానాలు చేయించారు.వాకిళ్లలో వేసిన అందమైన ముగ్గుల మధ్య గౌరవమ్మల ను పెట్టి పసుపు కుంకుమ అద్ది పూలతో పూజలు నిర్వహించారు.సంతోషాల సం క్రాంతి పండుగకు మహిళలు స్వాగతం పలికారు.గోదా కళ్యాణం నిర్వహించారు. సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా భోగి పండుగను నిర్వహించారు.భోగి మంటలను వేశారు.చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ డాన్సులు వేశారు.మండల పరిధిలోని జాస్తిపల్లి,తాళ్లగూ డెం,ముచ్చర్ల, పెద్దలచ్చతండా,గరిడేపల్లి, ఊట్కూరు,పండితాపురం తదితర గ్రా మాల్లో వైభవంగా భోగి వేడుకలు నిర్వ హించడం జరిగింది.జాస్తిపల్లి లో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కళావతి,తోటకూరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కరరావు, దొంతుల కృష్ణయ్య,మల్లెంపాటి అప్పారా వు,రాయల లక్ష్మణ్, దొడ్డ పుల్లమ్మ, వేముల మంగమ్మ, బత్తుల నాగేశ్వరరావు, దేవుండ్ల నరసింహారావు,పరమాత్మ చారి పాల్గొన్నారు.

## పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్..

## షాహిన్ స్పైసిస్ వారి ఆధ్వర్యంలో అలరించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు..

**కొణిజర్ల జనవరి 14 ప్రభాత వార్త:**

సంక్రాంతి భోగి పండుగ సందర్భంగా పల్లిపాడు ఫ్రెండ్స్ యూత్,షాహిన్ స్పైసీస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలో ఆడపడుచులు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2021 మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్హా పాల్గొనడం జరిగింది.ఇట్టి పోటీలో మొదటి బహుమతి కే.శ్రీలత, ద్వితీయ బహుమతి పీ.అనిత, తృతీయ బహుమతి ఆర్.సీత, నాల్గోవ బహుమతి డి.రమ్య శ్రీ వీటితో పాటు కన్సోలేషన్ బహుమతులలో మొదటి బహుమతి జీ.శ్రావ్య, ద్వితీయ బహుమతి ఏం.లలిత, తృతీయ బహుమతి యు.ఉమా, నాల్గోవ బహుమతి జీ.లీలావతి, ఐదవ బహుమతి డీ.పూజిత,ఆరవ బహుమతి జే.మోక్షి త, ఏడవ బహుమతి ఆర్.అఖిల, ఎనిమిదవ బహుమతి కే.శిరీష, తొమ్మిదవ బహుమతి ఏం.కవిత, పదవ బహుమతి సిహెచ్ సునీత గెలుచుకోవడం జరిగింది. వీరితో పాటు పార్టిసిపేట్ చేసిన ప్రతి ఒక్కరికి 250 రూపాయలు విలువగల రిలయన్స్ లోటస్ చాక్లెట్ బాక్స్ ఇవ్వడం జరిగింది.మిస్సెస్ ఇండియా మహమ్మద్ ఫర్హా గమాట్లాడుతూ పల్లిపాడు గ్రామం తనకి బాగా నచ్చిందని, వారి ప్రేమ అభిమానం ఆప్యాయత బాగుందని, అందుకే పల్లిపాడు వారు ఎప్పుడూ పిలిచిన కాదు అనకుండా వస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఆడపడుచులు వేసిన ముగ్గులు తనని బాగా ఆకర్షించాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్, షాహిన్ స్పైసీస్ ప్రొప్రైటర్ మదార్, గ్రోయింగ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ప్రొప్రైటర్ మేడూరి కిషోర్,రిలయన్స్ లోటస్ వరంగల్ జిఎం ప్రశాంత్, ద ొ ం డ ్ ఎ ా ట ి న ా ర ్య , న ల్ల వె ా త ం అరుణ,సీడ్ బాల మురళి కృష్ణ,లాక్మీ సెలూన్ వారు,మేడా యశ్వంత్, పాటి కార్తీక్,అడపా కౌశిక్, నంజాలా నితీష్, పాకాలాపటి నరేష్, మేడా ఉపజ్ఞ, పాకాలపాటి శ్రీజ, మేడా మోహన్ రావు,మేడా సైదులు, మేడా నరసింహారావు, మెరుగు వెంకటి మరియు పల్లిపాడు గ్రామ ఆ డ ్ ప డ ు చ ు ల ు పాల్గొన్నారు.



## సిపిఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

**కొణిజర్ల జనవరి 14 ప్రభాత వార్త**

:భారత కమ్యూనిస్టు పార్టీ తనికెళ్ల గ్రామ శాఖ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు.సిపిఐ కార్యాలయం వద్ద జరిగిన ముగ్గుల పోటీల్లో గ్రామంలోని 108 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి బహుమతి




ప్రధానోత్సవ కార్యక్రమానికి కొ నపర్తి విష్ణుమూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తనికెళ్ళ సర్పంచ్ గడల కళావతి , సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, అఖిలభారత మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి పాల్గొని ప్రసంగించారు సమాజంలో సగభాగం మహిళలే అని వారి భాగస్వామ్యం తోనే అన్ని రంగాలలో ప్రపంచం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పురుషులు కూడా మహిళల పట్ల వివక్షత చూపకూడదని వారి హక్కులను కాపాడే బాధ్యత పురుషులు తీసుకోవాలని తెలిపారు ప్రస్తుత సమాజంలో వస్తున్న రకరకాల వింత పోకడలు అలవాట్లు పట్ల మహిళలు జాగ్రత్తతో ఉండి కుటుంబాన్ని పిల్లలను వాటికి దూరంగా ఉంచుతూ ఆరోగ్యకరంగా వారిని పెంచాలని పిలుపునిచ్చారు సమాజం పట్ల బాధ్యతతో ఉండే పౌరుల్లా పిల్లలను తీర్చిదిద్దటంలో తల్లిదండ్రులు బాధ్యత వహించాలని కోరారు. గ్రామంలోని మహిళలు పరిశుభ్రత పట్ల పచ్చదనం పట్ల పిల్లల చదువు పట్ల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే సమాజం సుభిక్షంగా సంతోషంగా ఉంటుందని అన్నారు గ్రామంలోని ప్రజలందరూ కలిసిమెలిసి కుటుంబ సభ్యుల వలె ఉండాలని ఈర్ష ద్వేషాలు విడనాడి భోగిమంటల్లో వాటిని కాల్చివేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు పిన్నం పుల్లయ్య , పెదమల్ల సత్యం మంచి కంటి వెంకటి కొర్లపాటి సురేష్ వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ బక్క నాగేంద్ర ,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని సర్పంచ్ గడల కళావతి ప్రారంభించగా , జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కవిడ పావని , ద్వితీయ బహుమతి కవిడ అమృత , తృతీయ బహుమతి కొల్లూరి శ్రీలత లకు బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా పెద్దమల్ల విద్యాసాగర్, బక్క నాగేంద్రలు వ్యవహరించారు.

## అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన కామేపల్లి మకర జ్యోతి దర్శనం ను తిలకించిన అయ్యప్ప భక్తులు

**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి అయ్యప్ప నామస్మరణతో బుధవారం రాత్రి మారు మోగిపోయింది.కేరళలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శబరిమలలో మకరజ్యోతి దర్శన మిచ్చింది.ఈ సందర్భంగా స్థానిక సాయి బాబా ఆలయం ఎదురుగా మొండ్రు పుల్లయ్య గురుస్వామి,ఆరుద్ర బ్రహ్మం గురుస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతి దర్శనాన్ని అయ్యప్ప భక్తులు, స్థానికులు భారీ సంఖ్యలో తరలివచ్చి జ్యోతిని దర్శించుకుని తన్మయత్వం చెం దారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, అజ్మీర మహేందర్,గునిగంటి వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.






## బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

**చంద్రుగొండ ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలంలోని బుధవారం చంద్రుగొండ జాతీయ రహదారిపై బస్సు ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని చోటు చేసుకున్నది



వివరాలు ఎలా ఉన్నాయి చందర్లపాడు గ్రామానికి చెందిన జగన్నాథం లక్ష్మి మ్మ85 సంవత్సరాలు అనే వృద్ధురాలు చంద్రుగొండ ఎస్బిఐ బ్యాంక్ ఎనకాతన కూతురు నాగమణి ఇంటికి వస్తుండుగా తన కూతురు సభ్యులు గత రెండు నెలలు క్రితం జాతీయ రహదారి వెంట బైబిల్ మిషన్ చర్చ్ ప్రక్కహోటల్ ప్రారంభించగా ఆ హోటల్ చూసి అందుకు ముందుగా లక్ష్మి మ్మ హోటల్ వద్దకు చేరుకునే క్రమంలో రోడ్డు దాటుచుండగా విజయవాడ నుండి భద్రాచలం డిపో కి చెందిన బస్సు కొత్తగూడెం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు లక్ష్మి మ్మని ఢీకొనగా రోడ్డుకి లక్ష్మి మ్మ తల గట్టిగా గుద్దుకొని మిగతాజీవుగా పడి ఉండగా చుట్టుప్రక్కల వారిని చూడగా వృద్ధురాలు అప్పటికే మృతి చెందడంతో కూత వేటి దూరములో ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్ చేసి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు లక్ష్మి మ్మ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించినారు పండగ పూ.. లక్ష్మి మ్మ మృతి చెందడంతో ఆ ఇండ్లలో తీవ్ర విషాదాన్ని నింపింది

## పండగపూట విషాదం.

## ఆర్ఎంపీ తీవ్ర గాయాలు.

**పినపాక,ప్రభాత వార్త,జనవరి 14**

భోగి పండగ వేళ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి వ్యక్తికి గాయాలు ఆయన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు



తెలిపిన వివరాల ప్రకారం జానంపేట గ్రామానికి చెందికొమరం నాగేశ్వరరావు అనే ఆర్ఎంపీ వైద్యుడికిఇటీవలే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాగా ఇంటి పక్కనే తాత్కాలికంగా తాత్కాలిక నివాసం కోసం పరదా షెడ్ ఏర్పాటు చేసుకున్నారన్నారు. షెడ్‌కు అకస్మాత్తుగా నిప్పు అంటుకోవడంతో మంటలు చెలరేగి ప్రమాదం జరిగిందని, వెంటనే స్పందించి మంటలను అదుపు చేశామన్నారు. గాయపడిన నాగేశ్వరరావును చికిత్స నిమిత్తం మణుగూరు 100 పడకల ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలాన్ని విద్యుత్ ఏఈ వేణుగోపాల్ పరిశీలించారు.విద్యుత్ సంబంధించిన షార్ట్ సర్క్యూర్ వల్ల ప్రమాదం జరగలేదని అయన తెలిపారు.ప్రమాదానికి ఇతర కారణాలు ఏమైనా అయి ఉండవచ్చని ఆయన తెలిపారు.

## జర్నలిస్టులది అక్రమ అరెస్ట్

### - ప్రజావేదిక రాష్ట్రచైర్మన్ డా.తిరునహరి శేషు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 14 ప్రభాతవార్త :**

"ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా విచారణ చేపట్టకుండానే ఒక మీడియా సంస్థకి చెందిన జర్నలిస్టులను అరెస్టు చేయటాన్ని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ఖండించారు. ఏదైనా ఒక వార్తపై కథనంపై ప్రభుత్వానికి అభ్యంతరాలు ఉంటే ముందుగా ఆ వార్తను ప్రసారం చేసిన మీడియా సంస్థకి నోటీసులు ఇచ్చి విచారణ చేసిన తర్వాత చర్యలకు ఉపక్రమించాలి కానీ నేరుగా జర్నలిస్టులను ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వార్తలో ఉన్న వాస్తవికత సమాచారం ఎక్కడ నుండి వచ్చింది అనే విషయాలు విచారణలోనే బయటపడతాయి కాబట్టి నేరుగా జర్నలిస్టులను అరెస్టు చేయటం అక్రమం అని అభిప్రాయపడినారు. ఇటీవల కాలంలో ప్రభుత్వాలు తమకి నచ్చని వార్తలు పత్రికలలో మీడియాలో వచ్చినప్పుడు విచారణ లేకుండా జర్నలిస్టులను అరెస్టు చేయటం రివాజుగా మారిందని విమర్శించారు.

# రామకోటి గ్రంథాలు ఆవిష్కరణ

**- ఆవిష్కరించిన భద్రాద్రి దేవస్థానం ఈవో దామోదర్ రావు**

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:**



దాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం సమీపంలో గల ధ్యాన మందిరంలో అవసర ట్రస్ట్ డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ తమ సంస్థ ద్వారా సమర్పించిన గాయత్రి నామ సంఖ్యాక శ్రీరామ నామ లేఖనం ( రామకోటి) గ్రంథాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి (ఈ వో) కే.దామోదర్ రావు ఆవిష్కరించారు. అవసర సంస్థ తరఫున పదివేల ప్రతులను దేవస్థానానికి సంస్థ అధ్యక్షులు డా. అద్దంకి శ్రీనివాస్ అందించారు. వీటిని నిత్య కళ్యాణంలోని ఉభయ దాతలకు అలాగే ఆదివారం మూలవర్ల అభిషేకంలో పాల్గొనే ఉభయ దాతలకు ఉచితంగా అందించవలసిందిగా తమ సంస్థ నుంచి కోరారు. ఈ తరుణంలో నేటి నుంచి ఉభయ దాతలకు దేవస్థానం వారు ఆ ప్రతులను అందించనున్నారు.




# ఉద్యోగులకు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన కుటుంబాలకు మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మారు మూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సుఖ సంతోషాలు, భోగభాగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ మరి ఒకసారి మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.



# 29 మంది మావోయిస్టులు లొంగుబాటు

**చర్ల, ప్రభాతవార్త :**

చత్తీస్గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్, ఎఎస్పీ రోహిత్ షా మరియు కమాండెంట్ సిఆర్పిఎఫ్ 74 బెటాలియన్ హిమాన్షు పాండే ముందు 29 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లందరూ దర్భా మరియు కేరళపాల్ ఏరియా కమిటీలలో చురుకుగా ఉన్నారని ఎస్పీ వెల్లడించారు. వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నజరానా అందే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.



# విద్యుత్ రాయితీ లబ్ధిదారులకు ప్రభుత్వ లేఖలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రాయితీ పొందిన లబ్ధిదారులకు ప్రభుత్వ లేఖలను విద్యుత్ శాఖ సిబ్బంది అందిస్తున్నారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేరుతో దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల్లో రాయితీ పొందిన లబ్ధిదారులకు ఈ లేఖలను అందిస్తున్నారు దుమ్ముగూడెం మండల పరిధిలోని కే లక్ష్మీ మ్రపురం గ్రామంలో బుధవారం విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ పలువురు సిబ్బంది ప్రభుత్వ లేఖలను లబ్ధిదారులకు అందించారు దుమ్ముగూడెం మండలంలో ఉచిత విద్యుత్ పథకానికి 11 వేల మంది దరఖాస్తు చేసుకోగా అందులో ఎనిమిది వేల మంది విద్యుత్ రాయితీ పొందుతున్నారు ఈ లబ్ధిదారులందరికీ ప్రభుత్వం లేఖలను పంపించింది రాష్ట్రంలో 30 లక్షల పైచిలుకు వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ సరపరా చేస్తుందని విద్యుత్ సంస్థలకు 13,499 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు ప్రజలకు ఇంకా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తూ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు అందులో తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ రాయితీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# చత్తీస్ ఘడ్ సరిహద్దు గ్రామాల ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

**- 200 గిరిజన కుటుంబాలకు రగ్గులు డ్రస్సులు పంపిణీ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని చత్తీస్గఢ్ సరిహద్దు మారుమూల గిరిజన గ్రామాలైన గద్దమడుగు సిరిగుండం మానెగట్టు ములకనాపల్లి తదితర గ్రామాల ప్రజలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో రగ్గులు టార్పాలిన్ డ్రస్సులు అందజేశారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదేశంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాచలం ఏఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఏ శ్రీరాములు అభయ పౌండేషన్ వారు అందించిన సహాయ సహకారంతో సుమారు 7.5 లక్షల రూపాయలు విలువచేసే రగ్గులు టార్బాలిన్ డ్రెస్సులను మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన సుమారు 200 కుటుంబాలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు దీనికి సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ జి రాజిరెడ్డి వేముల కోటేశ్వరరావు జి భూపతిరావు దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య ఎస్సైలు కే రాజశేఖర్ గణేష్ వి నవీన్ సాయి ఆదినారాయణ మారుతి నర్సింగ్ విద్యార్థులు మారుమూల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# నేత్రపర్వంగా శ్రీకృష్ణ గోదా కళ్యాణం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసవ్రత మహోత్సవాల్లో భాగంగాచివరి రోజు శ్రీకృష్ణ గోదా కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ధనుర్మాస వ్రత మహోత్సవాల చివరి రోజున బుధవారం అమ్మవారికి 30వ పాశురం విన్నపం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వస్సేనపూజ పుణ్యావచనం యోత్రధారణ రక్షాబంధన యజ్ఞోపవీత ధారణ స్వామి వారి అమ్మవారి ప్రవర్లు మహా సంకల్పం మంగళాష్టకాలు జిలకర బెల్లం సమర్పణ మాంగల్యపూజ మాంగల్యధారణ స్వామివారికి అమ్మవారికి ఆశీర్వచనం మంగళహారతి విశేషప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్ర యుక్తంగా అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయు చున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాలకు, విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ మరి ఒకసారి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## గ్రామాలలో భోగ భాగ్యాల.. భోగి వేడుకలు.

### ముంగిళ్లలో ముగ్గులు వేసిన మహిళలు.

### పిల్లలకు భోగి పండ్లు పోసిన తల్లిదండ్రులు.

### ఆకట్టుకున్న గంగిరెద్దులు..

### హరిదాసుల విన్యాసాలు.

*ఏన్కూరు, జనవరి 14, ప్రభాతవార్త :*

తెలుగు వారికి అత్యంత ఇష్టమైన పెద్ద పండుగ సంక్రాంతి..ఈ మూడు రోజు ల్లో మొదటి రోజు భోగి..పాత సామాన్లను..మనసులోని నెగెటివ్ ఆలోచనల ను వదిలేసి..కొత్త వెలుగులతో జీవితాన్ని ప్రారంభించడమే ఈ పండుగ ము ఖ్య ఉద్దేశం.చలికాలం ముగిసి..సూర్యుడు తన దిశను మార్చుకునే సమయ ములో జరుపుకునే భోగి పండుగకు ఆధ్యాత్మికంగా..శాస్త్రీయంగా ఎంతో ప్రా ముఖ్యత ఉంది. భోగ్యం అంటే సుఖం..ధనం..ధాన్యం..రక్షణ..ఆ విధంగా ల భించిన భోగ్యాలను అనుభవించే వాడు భోగి..ఆరోగ్యము..ఆయువు..శాం తి ఆనందం కలగడానికి భోగి పండుగను జరుపుకున్నారు.దక్షి ణాయనము లో చేసిన పాపాలన్నీ గుట్టగా పోసి దహనం చేస్తే..పుణ్యకాలమైన ఉత్తరాయ ణం మంచి జీవితం ఇస్తుందని నమ్మకం.పాత వ్యవస్థలోనే చెడును మంటలో కాల్చి..సజీవతత్వాన్ని గ్రహించి..గణాత్మక పరివర్తనం చేయడమే భోగిమంట ల పరమార్థం.మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా..బుధవారం భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపు కు న్నారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాలలో మహిళలు ఇండ్ల ముందట తెల్ల వా రు జాము నుంచి భోగి మంటలు వేసుకొని..పాత వస్తువులు..దుస్తులు..కట్టె లు..పిడకలతో సామాగ్రిని మంటలలో వేసి భోగి మంటల చుట్టూ మహిళలు పిల్లలు తిరుగుతూ..సామూహికముగా నృత్యాలు చేస్తూ..ఆటపాటలతో సం దడి చేశారు.దీంతో గ్రామంలోని వీధులన్నీ భోగి మంటలతో వెలిగిపోయాయి. అనంతరం మహిళలు ఇల్లు..వాకిళ్లు..లోగిళ్లను శుభ్రం చేసి పేడా కలాపి చల్లి సప్తవర్ణాల రథాలు ముగ్గులతో అందంగా అలంకరించారు.ముగ్గుల మధ్యలో గొబ్బె మ్మలను ఉంచి..రేగి పండ్లు..నవధాన్యాలు..గరిక పోచలను..పిండి పూ ల మొక్కలను వేసి ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలు పెట్టి పసుపు.. కుంకు మలతో పూజలు నిర్వహించారు.ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులు ఇం డ్లను మామిడి తోరణాలతో అలంకరించి..తలంటు స్నానాలు ఆచరించి..సం ప్రదాయ దుస్తులను ధరించి దేవాలయాలకు వెళ్లి స్వామి వార్లకు ప్రత్యేక పూ జలు చేశారు.ఆ తరువాత తల్లిదండ్రులు చిన్నారులకు భోగిపండ్లు స్నానాలు చేయించి పూలు.. రేగి పండ్లతో కూడిన భోగిపండ్లను పోస్తూ దీవించారు.సూ ర్యుడికి ప్రతిష్టాత్మకమైన భోగి పండుగ కావడముతో సూర్యాస్తమయం కాక ముందే చిన్నారులపై భోగిపండ్లు పోసి దీవించారు.సూర్యుడు రూపం..రంగు పేరు కూ డా రేగు పండ్లకు ఉండడంతో ఆపండ్లను పవి త్రంగా భావిస్తూ పొద్దు న గొబ్బెమ్మల వద్ద వేశారు.అలాగే చిన్నారులను ఒక దగ్గర కూర్చోబెట్టి తలల పై రేగి పండ్లు..అక్షి ంతలు వేసి పెద్దలు ఆశీర్వ దించారు.చామంతిపూలు..చెర కు ముక్కలు..అరటిపండ్లు..చిల్లర రూపాయి నాణేలు కలిపి..శాస్త్రోక్తంగా చి న్నారుల తలపై ధారగా పోస్తే ఆయుష్షు పెరుగుతుందని పెద్దల నమ్మకం.దీని వల్ల పిల్లలకు ఆరోగ్యంతో పాటు జ్ఞానం కూ డా వస్తుందని భావిస్తారు.ఇళ్లల్లో ని పెద్దవాళ్లు పేరంటాల పేరుతో ఇరుగు..పొరుగు వారిని పిలిచి పసుపు..కుం కుమ ఇచ్చి శక్తి మేరకు బహుమతులు అంద జేశారు.మహిళలు ఇళ్ల ముంగి ళ్లను శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులు వేశారు.గంగిరెద్దుల ఆటలు..హరి దాసుల విన్యాసాలు.. ఆకట్టుకు న్నాయి.పిండి వంటలతో ప్రతి ఇంట్లో గుమగు మలాడిన్నాయి.పిల్లలు గాలి పటాలు ఎగుర వేసి ఆనందంగా గడిపారు.బం ధువులరాకతో పల్లెలన్నీ సందడిగా మారాయి.



## గార్ల ఒడ్డు దేవాలయంలో వైభవం..

### గోదాదేవి కళ్యాణ మహోత్సవం.

*ఏన్కూరు,జనవరి 14, ప్రభాత వార్త :*

మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలో వేంచేసి యున్న ప్రసిద్ధి పుణ్యక్షేత్రమై న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో బుధవారం భోగి పండుగ సంద ర్భంగా..గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్స వాన్ని ఆలయ ప్రధాన అర్చ కులు బీటుకూరి నాగరాజాచార్యులు..బీటుకూరి వేణుగోపాలచార్యులు..ఆ ధ్వర్యంలో నేత్రపరంగా వైభవంగా ఘనంగా నిర్వహించారు.తొలిత ఎదుర్కో లు ఘట్టం నిర్వహించారు.మూడు రోజుల సంక్రాంతి వేడుకలలో భాగంగా.. మొదటి రోజు భోగి పండుగ రోజు..పవిత్ర ధనుర్మాసం కార్యక్రమంలో భాగం గా..ఆండాళ్ తల్లి తిరుప్పావై అమ్మవారికి పరిణయ మహోత్స వ కార్యక్రమా న్ని ఆలయ వ్యవహారాల మేరకు..శాస్త్ర యుక్తంగా నిర్వహించారు.మకర సం క్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా మాదిరిగానే గోదా..రంగనా థుల స్వామి వారి కళ్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు.భాజాభజం త్రీలు..మంగళ వాయిద్యాలు..భక్తుల కోలాహలం నడుమ కళ్యాణం కమనీ యంగా జరిగింది.తిరుప్పావై సేవా కాలం..ఉత్స వ మూర్తులకు ప్రత్యేక అలం కరణ చేశారు.వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణాల నడుమ అంగ రంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా ఆలయంలోని పవిత్ర గంగా జలా లను తీసుకొచ్చి ఆలయాన్ని శుభ్రపరిచారు.గోదాదేవి కళ్యాణాన్ని తిలకించేం దుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు..కుటుంబ సమేతంగా బారు లు తీరి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం స్వామి వారికి మొక్కులు చె ల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు..గోదాదేవి విశిష్ట



తను భక్తులకు వివరించారు. ఉత్తరాయణం..పుణ్యకాలం ప్రవేశించే ఒకరోజు ముందు భోగి పండుగ రోజున అమ్మవారి కళ్యాణం నిర్వహించడం ఆనవా యితీగా వస్తుందన్నారు.ఈ కళ్యాణ మహోత్స వం సందర్భంగా..సొసైటీ చైర్మ న్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు..ఏన్కూరు మాజీ ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మ..గా ర్ల ఒడ్డు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా నర్సి..వ్యవసాయ మార్కెట్ వ్య వసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలూ నాయక్..ఉప సర్పం చ్ శివలంకి వెంకటేశ్వర్లు లను దేవాలయం ఈవో శాలువాలతో సన్మానించా రు.భక్తులకు తీర్థప్రసాదాలను వేద పండితులు అందజేశారు.సాయంత్రం పల్ల కి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.పెద్ద ఎత్తున మహిళలు మంగళ హార తులతో స్వామి వారికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బం ది..గ్రామస్తులు..భక్తులు..తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలను భావితరాలకందించాల్సిన బాధ్యత మనది

### మాజీ ఎమ్మెల్యే గుమ్మడి

*కారేపల్లి జనవరి 14 ప్రభాతవార్త*

మన ఆచార సాంప్రదాయాలను భావితరాలకు కావాల్సి న బాధ్యత మనదేనా అని గుమ్మడి నరసయ్య అన్నారు సింగరేణి(కారేపల్లి)మండల పరిధిలోని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య స్వగ్రామమైన టేకులగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్(మాస్ లైన్),పివైఎల్,పిఓడబ్ల్యు,పిడి ఎస్ యు సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహిళలందరూ ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్,వాలీబాల్ తో పాటు పలు



రకాల పోటీలను ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ గుమ్మడి సందీప్ అధ్యక్షతన జరిగిన ఉత్స వ ముగింపు వేడుకలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోటు రంగారావులు మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు పండుగలు మన సాంప్రదాయానికి ప్రతీకలని, మన సంస్కృతి మనతోనే ఆగిపోకుండా భావితరాలకు అందించాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలకు మన పండుగల యొక్క విశిష్టతను వివరించాలని వారు కోరారు.ప్రజలను విభజించి పాలించే పరిస్థితులు నేడు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. సినిమాలు, టీవీ సీరియల్లో ప్రజలలో ఈర్ష ద్వేషాలు, పగ, కక్షలు, కార్పన్యాలు పెంచుతున్నయనీ అన్నారు. కుటుంబాలలో కలతలు, తగాదాలు సృష్టిస్తున్నాయని వారు విమర్శించారు. ప్రజా వ్యతిరేకమైన సాహిత్యాన్ని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఉస్మానియా యూనివర్సి టీ ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ రాఘబోయిన గూడెం సర్పంచ్ సురేష్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి మండల నాయకులు గుగులోత్ తేజ నాయక్ ధరావత్ సక్రు పులకాని సత్తిరెడ్డి వడ్డే వెంకటేశ్వర్లు వేములపల్లి వీరన్న సూర్య పాక అనసూయ సరోజిని వార్డు మెంబర్లు మిరియా ముత్తి సుబ్బారావు గుమ్మడి నరసింహారావు దోమల సీత కొడెం రమణ గోగ్గిళ్ళ కృష్ణ మూడెం లక్షి ్మ కనకరాజు గుమ్మడి చైతన్య పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ ను.అప్పగించిన ఎస్ఐ

*కారేపల్లి: జనవరి 14 ప్రభాతవార్త*

రెండు సంవత్స రాల క్రితం పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను కారేపల్లి ఎస్సై గోపి రికవరీ చేసి సంబంధిత వ్యక్తికి బుధవారం అప్పగించారు. సింగరేణి మండలం బొక్కలతండాకు చెందిన బానోత్ వెంకటేష్ రెండేళ్ల క్రితం తన



ఒప్పో సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. వెంకటేష్ ఇచ్చిన ఫిర్యాదు తో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా లో ఫోన్ ట్రేస్ చేసి రికవరీ చేసి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. ఈ రికవరీలో మహిళా కానిస్టేబుల్

## మిర్చి రైతుల"కంట కన్నీరు"

### భారీ పెట్టుబడులు రైతుల ఆందోళన

### వైరస్ భయంతో కుదేలైన మిర్చి రైతు

*కారేపల్లి, జనవరి14 ప్రభాతవార్త*

ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులు సాగుచేసిన ఏ వంటలు కూడా కలిసి రాలేదు. అతివృష్టి ఫలితంగా ఒకవైపు వరి ఒకవైపు పత్తి పెసర నువ్వులు పంటలు దిగుబడులు రానష్టపోయిన రైతాంగం నేడు మిర్చి సాగుచేసిన రైతుల పరిస్థితి వైరస్ భయంతో అగమ్యగోచరంగా మారింది. ప్రధానంగా మిర్చి సాగుబడితో ఆర్థికంగా బలపడవచ్చని సంకల్పంతో మండలంలో వేలాది ఎకరాలు సాగుచేసిన మిర్చి రైతుల పరిస్తితి అగమ్య గోచరంగా మారింది.మండలంలోని అనేక ప్రాంతాల్లో ముందుగా హోటల్ సాగు చేసిన రైతులు ఒక మిర్చి కాపుతో పర్వాలేదనిపించిన లేత తోటలు మాత్రం వైరస్ బారిన పడ్డాయి.మండలంలోని అనేక ప్రాంతాలలో మిర్చివంట సాగు చేసిన క్రమంలో తోటలు ఏపుగా పెరిగి పూత, పిందె వస్తున్న తరుణంలో కొన్ని తోటలకు గత ఏడాది వచ్చిన నల్లి వైరస్ వచ్చిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి కాయలు సైతం రాలిపోతుండడంతో రైతులకు ఉపయోగం లేకుండా పోతున్నాయి. ప్రత్యామ్నాయ మందులను రైతులు పిచికారి చేస్తున్న కొన్ని ప్రాంతాలలో మిర్చి తోటలకు వైరస్ సోకినట్లుగా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే.ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి రైతులు తాము సాగుచేసిన మిర్చి తోటలను కొంత మేర వైరస్ బారి నుండి రక్షి ంచుకున్నా ఇటీవల కురిసిన ఆకాల వర్షాలు మూలిగే నక్కపై తాటిపండు వద్ద చందంగా "రైతులకు భారీగా నష్టాలకు గురిచేసాయి ఒకవైపు పూత రాకపోవడం, మరోవైపు చెట్లు ఎండిపోవడం, రైతులనుఆవేదనకు గురిచేసాయి. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు పెట్టుబడులు వెళ్లే అవకాశాలు లేనందున దిగాలు చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు మిర్చితోటలకు పెట్టుబడులుగా రైతులు పెట్టారు. కనీసం రెండు కావులు దిగుబడులు వచ్చినా నష్టాలు రావని రైతులు తెలుపుతున్నారు. చలి తీవ్రత అధికం కావటంతో తెగుళ్లు తగ్గిపోతాయనే ఆశలు చిగురించాయి. ఏది ఏమైనా గత రెండేళ్లుగా తామర పురుగుసోకి మిర్చి తోటలు వైరస్ బారిన పడటం రైతులలో తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు:పురుగు మందులపై ఆధారపడినా వైరస్ రాకుండా నివారించడం కష్టంగా మారింది. నష్టపోయిన పంట వల్ల పెట్టుబడి కూడా తిరిగి రాక అప్పుల పాలవుతున్నారు.పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాలని కోరుతున్నారు.



# వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం

**- జనవరి 18న ఖమ్మం గడ్డపై ఎర్రదండు కవాతు**

**- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు ఉత్సవాల బహిరంగ సభను అప్రతిహత విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ పాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని హేమచంద్రాపురం, కోరుకొండ, తెలగారమవరం, శ్రీనగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, గడ్డిగుట్ట, శేషగిరినగర్, లోతువాగు, లక్ష్మీదేవిపల్లి, అనిశెట్టిపల్లి, పట్టణపరిధిలోని రామవరం, బూడిదగడ్డ, బర్మా క్యాంపు తదితర గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... శతాబ్ద కాలంగా ఎర్రజెండా పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని, భూ పోరాటాల నుండి హక్కుల సాధన వరకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం సభ ఒక దిక్సూచిలా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కార్మికులు, కర్షకులు, మేధావులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని, ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశాల్లో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గెడ్డాడు నగేష్, పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, లక్ష్మారెడ్డి, వైకాని కృష్ణ, రాజు, జర్పుల మురళి, సాదిక్ పాషా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టీయూటీఎస్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 14 ప్రభాతవార్త:



కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేతులమీదుగా పిఆర్టీయూటీఎస్2026 సంవత్సరపు డైరీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిన పూనెం నరసయ్య,చింతపల్లి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పలు ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించి వాటి సాధనకు తమవంతుగా అసెంబ్లీలో ప్రస్తావించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరడం జరిగింది దానికి గౌరవ ఎమ్మెల్యే గారు మీ సమస్యల అన్నింటినీ నాకు సవివరంగా నివేదిక అందించండి రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, మహిళా అధ్యక్షురాలు కళావతి, జిల్లా కార్యదర్శి, రమేష్, రాష్ట్ర నాయకులు మోహన్,ప్రాసెట్ అధ్యక్షులు సుమన్, కొత్తగూడెం మండల అధ్యక్షులు కే భాస్కర్, చుంచుపల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య, సుజాతనగర్ మండల అధ్యక్షులు శ్రీరాములు, లక్షీ ్మదేవిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ పతి, టి సురయ్య పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో భోగిపండ్లతో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం

పాల్వంచ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:

పాల్వంచ మండలం కేశవాపురం–జగన్నాధపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో భోగి పండుగను పురస్కరించుకుని అమ్మవారికి భోగిపండ్లు (రేగుపండ్లు, పుష్పాలు)తో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ఆలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు జరిగాయి. పూజల అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయగా, పరిసర గ్రామాలు మరియు ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు సౌకర్యాలన్నీ దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు.



# అనారోగ్యంతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మదర్ సాహెబ్ (బాబా) మృతి

- పార్టీ కండువా కప్పి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
- మదర్ సాహెబ్ ఆటో కార్మికులకు చేసిన సేవలు మరువలేనివి

**చంద్రుగొండ ప్రభాతవార్త:** అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐఎన్.టీ.యూ.సీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ మదర్ సాహెబ్ (ఆటో బాబా) (60) మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. అతని పూర్తి పేరు మదార్ సాహెబ్ అయినా కూడా ఆటో బాబా గానే ఎక్కువ మందికి సుపరిచితుడు. కొన్ని ఏళ్ల క్రితం జూలూరుపాడు నుంచి చంద్రుగొండ కు చంద్రుగొండ నుంచి వియ్యం బంజర వరకు అంతగా రవాణా వ్యవస్థ లేని సమయంలో సొంత బస్సును కొనుగోలు చేసి ప్రయాణికుల కోసం నడిపారు. దాని తర్వాత కొన్ని రోజులు జీబ్ నడిపి, ఆటో ఫీల్డ్ లోకి వచ్చారు. అలా ఆయన ప్రయాణం సాగిస్తూ... ఆటో కార్మికుల యూనియన్ నాయకుడిగా జిల్లా ఐఎన్.టీ.యు.సీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆటో కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే తానున్నానంటూ అక్కడికి వాలిపోయి. ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఆయన ముందుండేవారని. ఆటో కార్మికులతో పాటు పలువురు కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి



నిబద్ధత కలిగిన కార్యకర్తగా ఉంటూ పార్టీకి ఆయన ఎనలేని సేవలు చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన కాంగ్రెస్ పార్టీని విడలేదు. ఓవైపు ఆటో కార్మికుల సమస్యలు, మరోవైపు పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ, తన కుమారులను ఉన్నత చదువులు చదివించి గొప్ప ప్రయోజకులుగా తీర్చిదిద్దాడు. ఇలా అందరికీ సుపరిచితుడైన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. మదార్ సాహెబ్ మరణవార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ కండువా ఆయన భౌతిక కాయం పై కప్పి ఘనంగా నివాళులర్పించారు. మదార్ సాహెబ్ పార్థివ దేహాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ, టిడిపి, న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన నాయకులు, ఆటో కార్మికులు, సందర్శించి నివాళులర్పించారు.




# జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

కొత్తగూడెం, జనవరి 14 ప్రభాతవార్త:




సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతి ప్రతి ఇంటిలో సిరి సంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని ఆయన ఆకాంక్షి ంచారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగగా సంక్రాంతి నిలుస్తుందని పేర్కొన్నారు. పంట చేతికి వచ్చిన ఆనందంతో రైతులు జరుపుకునే ఈ పండుగ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత పునరుత్తేజాన్ని అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త ఆశలు, కొత్త వెలుగులతో ప్రజలు తమ జీవితాలను ప్రారంభించుకోవాలని, కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**- బోగి మంటల్లో బిల్లు కాగితాలు దగ్ధం**

కొత్తగూడెం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:



వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజివిక మిషన్ గ్రామీణ (విబి జి రామ్ జి) చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బోగి మంటల్లో విబి జి రామ్ జి బిల్లు కాగితాలు దగ్ధం చేసి నిరసన తెలిపారు, కొమరం భీం కాలనీలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి కూలీలను అన్యాయం చేసిందన్నారు, పథకం యొక్క మౌళిక స్వభావాన్ని మార్చివేసిందన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో పని గ్యారంటీ కల్పించాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసిందని విమర్శించారు, అదేవిధంగా నిధుల కేటాయింపులో కూడా 90నుండి60శాతానికి తగ్గించిందన్నారు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపి ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్ర చేసిందన్నారు, గ్రామీణ నిరుద్యోగం కార్పోరేట్ సంస్థలకు అవసరమైనందున కేంద్ర ప్రభుత్వం వారి ప్రయోజనాల కోసం చట్టాన్ని మార్చిందని అన్నారు, వెంటనే విబి జి రామ్ జి బిల్లు ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోట బాలక్రిష్ణ , సిద్దెల రాములు, సోల్తి రఘు, నర్సింహారావు, భారతమ్మ, పూజారి నాగమణి,నసూర్ తదితరులు పాల్గొన్నారు.

# తూటికుంట్ల గ్రామంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## - గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తూళ్లూరి లక్ష్మీ మ్మనరసయ్య రిబ్బన్ కట్ చేసి ముగ్గుల పోటీని ప్రారంభించారు. గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి . మొదటి బహుమతిని తూళ్లూరి రాఘవయ్య, తూళ్లూరి నారాయణ,తిరపమ, జ్ఞాపకార్థం వారి కుమారులు తుళ్లూరు కొండలరావు తూళ్లూరు ,రామయ్య 10116, రెండవ బహుమతిని కంచర్ల ముత్తయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కంచర్ల అచ్చయ్య, వెంకటి 7116, మూడవ బహుమతిని తన్నీరు వెంకయ్య శేషమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తన్నీరు శ్రీనివాసరావు 5116, నాలుగో బహుమతిని దుంపల ఆశీర్వాదం జ్ఞాపకార్థం వారి కుమారుడు దుంపలు సురేందర్ 3116, ఐదవ బహుమతిని పగిటిపల్లి మరియమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కృష్ణ, ఆరవ బహుమతిని సీయోను ప్రార్థన మందిరం వారు 1516 బహుమతులు అందజేశారు గెలుపొందిన వారు పాశం సుజాత మొదటి బహుమతి, పాపినేని ఉషారాణి రెండో బహుమతి, పాపినేని శివలక్ష్మి మ్మ మూడో బహుమతి, పాపినేని వాగ్దేవి నాలుగో బహుమతి, కన్నెగంటి శిరీష ఐదవ బహుమతి, పగిడిపల్లి కావేరి ఆరో బహుమతి పలిమెల రమాదేవి ఏడో బహుమతి, తన్నీరు రేణుక ఎనిమిదవ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గం, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భాగం సేవ పౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు...



**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోనిగోవిందాపురం( ఏ) గ్రామంలో భాగం సేవా ఫౌండేషన్ అధినేత భాగం రాకేష్ ఆధ్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు రాయన్నపేట గ్రామ సర్పంచ్. ఇస్రం కరుణ గోవిందపురం (ఎ )గ్రామ సర్పంచ్ పాల్గొని బహుమతులు ప్రధానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వడ్డబోయిన ఉపేంద్ర మరియు మిగిలిన వార్డు నెంబర్లు మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు కావూరి జనార్దన్ రావు భాగం సాయి ప్రసాద్ కావూరి వెంకట్రావు మాజీ సర్పంచ్ మేడేపల్లి కోటేశ్వరరావు బొబ్బిళ్ళ తిరుపతి వడ్డబోయిన సాయి పాల్గొన్నారు.

# గౌరవరం గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించండి

## - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు పంచాయతీ సర్పంచ్ శ్యామల రవి వర్మ వినతిపత్రం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని గౌరవరం గ్రామపంచాయతీ సర్పంచ్ శ్యామల రవివర్మ పలువురు ప్రజాప్రతినిధులు బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును కలిసి గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఒక వినతి పత్రాన్ని సమర్పించారు గ్రామపంచాయతీలో ఉన్న నాలుగు గ్రామాలైన గౌరవరం లింగాపురం పైడాకులమడుగు తాటివారిగూడెం గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని త్రాగునీరు రహదారులు సాగునీరు విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యలను సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామపంచాయతీలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు అంగన్వాడి భవన నిర్మాణాలు రహదారుల నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు నూతన సర్పంచ్ గా ఎన్నికై ఒక ప్రణాళికను సిద్ధం చేసిన రవివర్మను ఎమ్మెల్యే అభినందిస్తూ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అనంతరం భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సున్నం రమేష్ సూర్యనారాయణ చంటి నారాయణ ముద్దరాజు నరసింహారావు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు బహుమతుల ప్రధానం



**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని సింగవరం గ్రామంలో కల్లూరి రామచంద్రయ్య విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్లూరి రామచంద్రయ్య క్రికెట్ కప్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి ఈ సందర్భంగా విజేతలకు నిర్వాహకులు బహుమతి ప్రధానం చేశారు ప్రథమ స్థానం సాధించిన పుష్ప 11 కొడిమి వెంకటేష్ టీం కు 5016 రూపాయలు ద్వితీయ స్థానం సాధించిన వర్సా వారియర్స్ వినోద్ టీంకు 3016 రూపాయలు తృతీయ స్థానం పొందిన కల్లూరి కింగ్స్ వంశీ టీం కు 1500 రూపాయలను టోర్నమెంట్ చైర్మన్ కల్లూరు వెంకటేశ్వరరావు( గిర్దావర్) గ్రామపంచాయతీ సర్పంచ్ నూప నాగలక్ష్మి మ్మ చేతులు మీదుగా అందించారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యలో రాణించి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ లోని సింధూర్ యుద్ధ వీరుడు కొడిమే రమేష్ ను 2025 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన వర్సా స్వాతి లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏటిపి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు బొర్రయ్య భద్రయ్య సోయం కృష్ణ రాంబాబు పలువురు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో వైభవంగా శ్రీకృష్ణ గోదా కళ్యాణం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసవ్రత మహోత్సవాల్లో భాగంగాచివరి రోజు శ్రీకృష్ణ గోదా కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు ధనుర్మాస వ్రత మహోత్సవాల చివరి రోజున బుధవారం అమ్మవారికి 30వ పాశురం విన్నపం నిర్వహించారు ఈ సందర్భంగా విశ్వస్సేనపూజ పుణ్యావచనం యోత్రధారణ రక్షాబంధన యజ్ఞోపవీత ధారణ స్వామి వారి అమ్మవారి ప్రవర్లు మహా సంకల్పం మంగళాష్టకాలు జిలకర బెల్లం సమర్పణ మాంగల్యపూజ మాంగల్యధారణ స్వామివారికి అమ్మవారికి ఆశీర్వచనం మంగళహారతి విశేషప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్ర యుక్తంగా అర్చకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు




# 20న మృత్యుంజయ స్వామి జాతర వేలం పాటలు

**మధిర జనవరి 14 ప్రభాతవార్త:**

ఈనెల 20న శ్రీ మహా మృత్యుంజయ స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా వేలంపాటలు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. జాయింట్ వీల్ ఏర్పాటు, ప్రసాదాలు విక్రయం కొబ్బరికాయల విక్రయం కొబ్బరిచిప్పల సేకరణ అంశాలకు సంబంధించి వేలంపాటలు జరుగుతాయని తెలిపారు.ఆసక్తి గల వారు నిర్దేశించిన డిపాజిట్ సొమ్మును కట్టి వేలంపాటలో పాల్గొనవలసిందిగా ఆలయ ఈవో జగన్మోహన్రావు కోరారు. ఇతర వివరాలకు నేరుగా సంప్రదించాలని కోరారు.

# మధిర మున్సిపాలిటీలోవరద ముంపుకు శాశ్వత పరిష్కారం

## - రూ.140 కోట్లు మంజూరు చేసిన మున్సిపల్ శాఖ

**మధిర జనవరి 14 ప్రభాతవార్త:**

మధిర మున్సిపాలిటీ నీ రాష్ట్రంలోనే మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధిర మున్సిపాలిటీలో వరద నీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రతిపాదించిన పనులకు గాను మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ శాఖ నుంచి 140 కోట్లు మంజూరు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.ప్రతి ఇంటి నుంచి వచ్చే మురుగునీటి తరలింపుకు ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఓవైపు జరుగుతుండగా తాజాగా మంజూరైన భారీ మొత్తం నిధులతో వరద ముంపు లేకుండా శాశ్వత పరిష్కారానికి మార్గం సుగమయింది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.140 కోట్లు మంజూరు అయ్యాయి. వరద నీటి కాలువలు, మధిర మున్సిపాలిటీ నీ వైరా నది వరద ముంపు నుంచి శాశ్వత ముగా విముక్తి కల్పించేందుకు భారీ రిటైనింగ్ వాల్, ప్రస్తుతం మధిర మున్సిపాలిటీలో ఉన్న వరద నీటి కాలువలకు రీ డిజైనింగ్ పనులు తాజా నిధుల ద్వారా చేపట్టనున్నారు. పట్టణంలో వరద నీటిని మళ్లించేందుకు ఆర్సీఎం చర్చి రోడ్డు నుంచి సాయిబాబా టెంపుల్ వరకు రైల్వే అండర్ బ్రిడ్జి మీదుగా వరద కాలువ నిర్మాణం చేపట్టనున్నారు. పులకడం వారి వీధి/ఆర్ అండ్ బి సబ్ డివిజన్ ఆఫీసు నుంచి శివాలయం వరకు, రామాలయం నుంచి యాదవ బజార్ వరకు, రైస్ మిల్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు, వ్యవసాయ మార్కెట్ నుంచి డంపింగ్ యార్డ్ వరకు, ఇల్లందులపాడు ప్రాంతంలో అదేవిధంగా మడుపల్లి ప్రాంతంలో, అంబారుపేట, మరియు శివాలయం నుంచి రాయపట్నం బ్రిడ్జి వరకు మొత్తం వరద కాలువల నిర్మాణానికి రూ.40 కోట్లు ఖర్చు చేయనున్నారు. మధిర మున్సిపాలిటీ వెంట ప్రవహిస్తున్న వైరా నది పొడవునా మొత్తంగా భారీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.65 కోట్ల రూపాయలు వెచ్చించనున్నారు. ప్రస్తుతం మధిర మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వరద కాలువలు అన్నింటిని రీ డిజైనింగ్ చేయడానికి రూ.35 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# ప్రజాభవన్లో ఘనంగా భోగి వేడుకలు



**మధిర జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాల్లో భాగంగా బుధవారం భోగి వేడుకలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ సీఎం సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేకువజామున కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక భోగి పూజలను భోగి మంటలను గంగిరెద్దుల కోలాటాలను నిర్వహించారు. తెలుగు సాంప్రదాయాల లోగిళ్ళలో సంక్రాంతి వేడుకలు సంప్రదాయానికి ప్రతిరూపాలని ఈ సందర్భంగా నందిని పేర్కొన్నారు. వేడుకల కార్యక్రమాల ను సంతోషాల నడుమ ప్రజలందరి మధ్య జరుపుకోవడం గొప్ప అనుభూతినిచ్చిందని ఆమె అన్నారు.

# ఘనంగా భోగి సంబురాలు...

**- కార్మిక వాడల్లో అంబరాన్నంటిన వేడుకలు..**





**రుద్రంపూర్, జనవరి 14 ప్రభాతవార్త:**

భోగి పండుగను పురస్కరించుకుని కార్మిక ప్రాంతంలో సంబురాలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామునే ప్రజలు తమ ఇళ్ల ముందు భోగి మంటలు వేసి సంప్రదాయ పద్ధతిలో పండుగను జరుపుకున్నారు. పాత వస్తువులు, ఎండు కట్టెలు, పనికిరాని సామగ్రిని మంటల్లో వేసి, పాతదాన్ని విడిచిపెట్టి కొత్త జీవనానికి ఆహ్వానం పలికారు. భోగి మంటల చుట్టూ కుటుంబ సభ్యులు, పిల్లలు చేరి ఆనందంగా ఆటపాటలతో పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి, గొబ్బెమ్మలను ఏర్పాటు చేయగా, వాడలంతా పండుగ కళతో కళకళలాడాయి. చిన్నారులు కొత్త బట్టలు ధరించి భోగి మంటల వద్ద సందడి చేశారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఖాయం...

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- పాత పాల్వంచలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కొత్వాల**



**పాల్వంచ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:**

తెలంగాణా రాష్ట్రం లో ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ బుధవారం పాత పాల్వంచ లో జరిగిన ఎన్నికల ప్రచారాన్నీ కొత్వాల ప్రారంభించారు. విజయాన్ని కాంక్షి స్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజాభిమానంతో కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మేయర్ పీఠం ఎక్కడం ఖాయం అన్నారు.అదే విధంగా పాల్వంచ లోని ..27 డివిజన్ లలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కంకణం కట్టుకుని ప్రచారం గావించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము కొండూరి లక్ష్మణ్ బొందిల బాలు వెంకట కృష్ణ సంపత్ ధర్మరాజుల రమేష్ యాట రాఘవ యాట వినయ్ యాట నరసింహారావు పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు హేయమైన చర్య...

**- జర్నలిస్టులను అర్ధరాత్రి అరెస్టు చేయడం సరైంది కాదు**

**కొత్తగూడెం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:**



ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టు హేయమైన చర్య అని,జర్నలిస్టుల అక్రమ అరెస్టును,ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లి సోదాలు చేయడాన్ని ఖండిస్తున్నామని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియాకు ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉందని అంతేకాని ప్రశ్నించే వారిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టులు చేయడం, జర్నలిస్టులను వారి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం జర్నలిస్టుల ఇళ్ళ తలుపులు బద్దలు కొట్టడమేంటని ప్రశ్నించారు.ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీ ప్రజాస్వామ్యం అని చెప్పిన రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేకుండా పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఎటువంటి నోటీసులు, సెర్చ్ వారెంట్ లేకుండా ఎన్టీవీ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లి సోదాలు నిర్వహించడం లాంటి దుర్మార్గపు చర్యలను మానుకోవాలన్నారు.మీడియా సంస్థలను భయపెట్టాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చూస్తుందని,సిట్ వేసిన ప్రభుత్వం సిట్ విచారణ జరగకముందే అరెస్టు చేసిన ముగ్గురు జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా గోదా-రంగనాథుల కల్యాణం..

**- భోగి పర్వదినాన ప్రత్యేక పూజలు పాల్గొన్న కొత్వాల కుటుంబ సభ్యులు**



**పాల్వంచ టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:**

పాత పాల్వంచలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదా-రంగనాథుల కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.దేవాలయ ప్రధాన పూజారి కందాల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు ఆధ్వర్యంలో ఈ కల్యాణోత్సవం వైభవంగా జరిగింది.భోగి పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, వందలాది మంది మహిళా భక్తులు, భక్తజనం గోదా-రంగనాథుల కల్యాణాన్ని తిలకించి పుణ్యఫలితాలు పొందారు. ఈ ప్రత్యేక పూజల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవితో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొత్వాల సత్యనారాయణ,వనమా పద్మావతి,పువ్వాల వెంకటేశ్వర్లు,కిలారి సుజాత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ రంగ వల్లులు ఆడ బిడ్డల కళారూపాలు

**- పోటీలో గెలుపు ఓటములు సహజం**

**- బహుమతులు ప్రధానం చేసిన ఎంఎల్ఏ కూనంనేని**



**కొత్తగూడెం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:**

చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు పదును పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకువలు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల పండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని,శరీరంలోని నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్తో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మి, కైసర్, షాహీన్, జోసఫ్ పాల్గొన్నారు.



# ప్రాణసంకటంగా చైనా మాంజా...

**- పోలీస్ చర్యలకన్నా ముందే పౌరుల స్వీయ రక్ష!**

**కొత్తగూడెం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త:**

పతంగుల సంబురం ఇతరులకు ప్రాణసంకటంగా మారుతోంది. పండుగ సరదా ఇతరులకు ఇబ్బందిగా మారుతోంది. లేకపోతే చైనా మాంజాతో వాహనదారుల మెడతెగాలి. ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు చైనా మాంజలు మృత్యుకూపాలుగా మారుతున్నాయి. నిషేధం ఉన్నప్పటికీ చట్టాన్ని లెక్కచేయని కొందరు చైనా మాంజ అమ్మకాలను కొనసాగిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చైనా మాంజ విక్రయాలపై చర్యలు తీసుకోవాలని, అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు, క్షేత్రస్థాయిలో పకడ్బందీ కార్యాచరణ కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండడంతో జనాలే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రమాదం జరిగిన తరువాత బాధపడటం కన్నా, ముందే జాగ్రత్తలు తీసుకోవడమే మంచిదన్న ఆలోచనతో చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీకి చెందిన ప్రైవేట్ సంస్థలో పనిచేసే ఉద్యోగి ఎన్.డి.రవితేజ వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో హెల్మెట్తో పాటు మెడకు రుమాలు చుట్టుకొని ప్రయాణిస్తూ తన ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.





# కురుమ సంఘం యూత్ కమిటి ఏకగ్రీవ ఎన్నిక

**- సమాజ సేవలో ముందుకు పోతాం: రాంబాబు**

**ఖమ్మం జనవరి 14, ప్రభాతవార్త:**



సమాజానికి ఉపయోగపడే ఈ సామాజిక సేవా కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పాల్గొని పదిమందికి ఆదర్శంగా ఉండాలని ఖమ్మం నగర కురుమ సంఘ అధ్యక్షులు మారాటి రమేష్ పేర్కొన్నారు.ఖమ్మం నగరం కురుమ సంఘం పెద్ద కురుమ రాం మల్లేశం అధ్యక్షతన బుదవారం సమావేశాన్ని నిర్వహించారు.కురుమలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.అనంతరం యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూత్ కమిటి అధ్యక్షులుగా ఎమ్మే రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా గోరిగే సందీప్,కోశాధికారిగా ఏనుగు వినయ్ తో పాటు పలువురిని కోర్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కురుముల కులదైవమైన శ్రీ బీరప్ప కామరాతి స్వామి ఆలయం వద్ద కుల పెద్దల సమక్షంలో కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా యూత్ కమిటీ నూతన అధ్యక్షులు ఎమ్మే రాంబాబు కులపెద్దలకు ముందుగా భోగి,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు.అనంతరం రాంబాబు మాట్లాడుతూ... నగర కురుమ సంఘం పెద్దల ఆశీస్సులతో ఎన్నికైన మేము సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.యూత్ చెడు అలవాట్లకు బానిస కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్నతమైన ఆలోచనలతో మంచి విద్య బుద్ధులతో ముందుకు పోతామని అన్నారు.యూత్ సామాజికంగా ఆర్థికంగా రాజకీయపరంగా ఎదగాలంటే కేవలం అది విద్యతో మాత్రమేనని ఉన్నతమైన సధులు చదివి పబ్లిక్ లేద ప్రైవేట్ సంస్థ రంగాలలో ఉద్యోగాలు చేసి పదిమందికి మార్గదర్శకులుగా ఉండాలని యూత్ కు పిలుపునిచ్చారు. నగర అధ్యక్షులు మరాటీ రమేష్ మాట్లాడుతూ యూత్ చేసే ప్రతి పని కూడా సమాజ హితవు కోసం పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని యూత్ ని ఉద్దేశించి ఆయన కోరారు.ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి గౌరీ శంకర్, కోశాధికారి చిందం సైదులు,చెలోజి మల్ల మధు, జిల్లా కురుమ సంఘం నాయకులు పట్టణ కురుమ సంఘం నాయకులు కుల పెద్దలు పాల్గొని యూత్ కమిటి సభ్యులను అభినందించారు.




# కన్నుల పండుగగా భోగి

**ఖమ్మం కల్చరల్, జనవరి 14 ప్రభాతవార్త:**



భోగి పండుగను నగరంలో బుధవారం కన్నుల పండుగగా జరిపారు. సూర్యుడు మకరరాశి లోకి సంక్రాంతి ప్రవేశించే ముందు రోజు ప్రజలు భోగి పండుగను జరుపుకుంటారు. పాత వస్తువులు, పాత చీపుర్లు, ఎండిన కొబ్బరి మట్టాలు, పెద్ద పెద్ద దుంగలు పోగు చేసి బుధవారం తెల్లవారు జామున భోగి మంటలు నిర్వహించారు. భోగి నాడు కొత్త అల్లుళ్ళను, కూతుళ్ళను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొమ్మల కొలువు తీశారు. చిన్న పిల్లలకు రేగిపండ్లు, చిల్లర నాణ్యాలు, శెనగపప్పు, బూరుగులు కలిపి భోగి పండ్లు పోశారు. ముత్తాయిదావులు తాంబూలాలు ఇచ్చి వాయినాలు తీసుకుంటారు. గంగిరెద్దుల మేళతాళాలు, వాకిళ్ళ ముందు హరిదాసులు హరినామస్మరణలు చేశారు. చిన్నారులు గాలిపటాలు వేసి ఆనందం పొందారు. నగరంలోని వీధులన్ని రంగవల్లులతో ముస్తాబు చేశారు. తలతల మెరిసే ముత్యాలముగ్గులతో వాకిళ్ళు కళకళలాడాయి. భోగి పండుగ సందర్భంగా వైష్ణవ దేవాలయాలు గోవింద నామంతో మారుమ్రోగాయి. ఈ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



# 17న సాయుధ పోరాట అమరుల సంస్మరణ సభ

**- మచ్చా వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ**

**- విలేకరుల సమావేశంలో మచ్చా విద్యాసాగర్**

**ఖమ్మం జనవరి 14 ప్రభాతవార్త:**




తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ల 77వ సంస్మరణ సభ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మచ్చా విద్యాసాగర్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1949 జనవరి 17న ఆనాడు నెహ్రూ సైన్యం కాల్చి చంపారని, ఈ పోరాటంలో మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి లు అమరులు అయ్యారని తెలిపారు. వారి జ్ఞాపకార్థం 77వ సంస్మరణ సభ ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ త రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏపీ అధికార ప్రతినిధి ఐఎఫ్ టు ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ , చావా రమేష్, దురుసోజు రమేష్ తో పాటు అనేకమంది అతిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎన్ తిర్మల్ చే రచించిన మచ్చ వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గోకనపల్లిలో జరిగే సంస్మరణ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మోడెం వెంకన్న, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ, అడ్వకేట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖండాంతరాల్లో రెపరెపలాడిన ఎర్ర జెండా!

**- యూకే ఐల్ ఆఫ్ వైట్‌లో సిపిఐ శతాబ్ది సంబురాలు**

**- ఖమ్మం కమ్యూనిస్టుల ప్యాషన్ విదేశాల్లో ప్రతి ధ్వని**

**- తండ్రి అభిమానాన్ని ప్రపంచానికి చాటిన లతీఫ్ నవాజ్**

**- 18న ఖమ్మం వేడుకలకు ముందుగానే యూకేలో జిందాబాద్ నినాదాలు**

**- ఎర్ర కేక్ కట్.. మిఠాయిల పంపిణీకి ప్రవాస భారతీయుల సిద్ధం**




**ఖమ్మం టౌన్ ప్రభాతవార్త:** ఖండాంతరాల దాటి ఎర్ర జెండా ప్రతిష్టను ప్రపంచానికి చాటారు ఖమ్మం కమ్యూనిస్టులు. యునైటెడ్ కింగ్డమ్‌లోని ఐల్ ఆఫ్ వైట్ ద్వీపం ప్రాంతంలో సిపిఐ పార్టీ జెండా రెపరెపలాడింది. విదేశ గగనతలంలో వినిపించిన "సిపిఐ జిందాబాద్" నినాదాలు అక్కడి ప్రవాస భారతీయుల హృదయాలను పులకరింపులు రేకెత్తించాయి.సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి, సీనియర్ నాయకుడు షేక్ జానీ మియా తనయుడు లతీఫ్ నవాజ్ (ఎన్ఆర్ఐ) ఆధ్వర్యంలో ముందస్తుగా విజయోత్సవ సంబురాలు జరిగాయి. తండ్రికి పార్టీపై ఉన్న అచంచల ప్రేమ, నిబద్ధతను ప్రపంచం దాకా చాటాలని భావించిన లతీఫ్ నవాజ్, అక్కడి స్నేహితులతో కలిసి ఎర్ర జెండాను ఎగురవేశారు. ఖమ్మం శతాబ్ది సంబరాలకు గౌరవం తెలపడం తమ పుట్టిన నేల పట్ల తన బాధ్యతగా భావిస్తున్నానని నవాజ్ తెలిపారు.సిపిఐ వందేళ్ల శతాబ్ది ఉత్సవాలు ఈనెల 18న ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో యూకేలో ముందుగానే వేడుకల వాతావరణం నెలకొంది. ఐల్ ఆఫ్ వైట్ ద్వీపం నినాదాలతో మార్మోగగా, పార్టీ ప్లకార్డులతో యువకిశోరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈనెల 18న యూకేలోని ప్రవాస భారతీయులతో కలిసి ఎరుపు రంగు కేక్ కట్ చేసి, మిఠాయిల పంపిణీ చేస్తూ వేడుకలను జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.ముందస్తు సంబురాల్లో ఖమ్మం జిల్లాకు చెందిన రాకేష్, వినయ్, మహేందర్, శరత్ తదితరులు పాల్గొని విజయోత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

# పోరాటాల స్మరణ..

**- భవిష్యత్తు దిశగా సిపిఐ!**

**- 18న శతాబ్ది ఉత్సవ మహాసభకు ఖమ్మం సిద్ధం**

**- వంద అడుగుల జెండాతో పేలున్న ఎరుపు అల**

**- కార్పొరేట్ల కబంధహస్తాల్లో దేశం..**

**- కమ్యూనిస్టులే రక్షకులు**

**- హేమంతరావు**

**- మూడు మార్గాల్లో విశాల్ ప్రదర్శనలు**

**- వందేళ్ల పోరాటాలకు నివాళులు..**

**- నూతన కార్యాచరణకు పిలుపు**

ఖమ్మం టౌన్, ప్రభాతవార్త :వందేళ్ల పోరాటాల పునస్స్మరణతో - భవిష్యత్తు కార్యాచరణ రూపకల్పన లక్ష్యంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈనెల 18న ఖమ్మంలో ఘనంగా జరగనుందని ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. 2024 డిసెంబర్ 26న కాన్పూర్లో ప్రారంభమైన ఉత్సవాలు ఖమ్మంలో జరుగనున్న మహాసభతో ముగుస్తాయని అన్నారు. అదే రోజు జాతీయ కౌన్సిల్ సమావేశం, జాతీయ సెమినార్ కూడా జరుగుతుందని హేమంతరావు పేర్కొన్నారు.బుధవారం శతాబ్ది ప్రచారంలో భాగంగా వంద అడుగుల సిపిఐ జెండాతో ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ కొత్త బస్టాండ్, రాపర్తి ఫ్లైఓవర్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది.ప్రదర్శనను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ "ప్రజల హక్కుల సాధన, సమానత్వం- సంక్షేమమే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ లక్ష్యం. ఓట్లు, నోట్లు సిపిఐ ఎజెండా కాదు; ప్రజా సమస్యల పరిష్కారమే మా రాజకీయ సాధన" అన్నారు.దేశం కార్పొరేట్ల కబంధ హస్తాల్లో చిక్కుకుందని, ఈ దోపిడీకి అడ్డుకట్ట వేసే శక్తి కమ్యూనిస్టులకే ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సిపిఐ మరోవిడుగు పోరాటానికి సిద్ధమవుతుందని తెలిపారు.ఖమ్మంలో మూడు దిశల్లో విశాల్ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.పెవిలియన్ మైదానం నుంచి జనసేవాదళ్ కవాతు, కళాకారుల ప్రదర్శనలు మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరుతాయి.వైరా రోడ్డు వైపు నుంచి వచ్చిన వాహన ర్యాలీ శ్రీశ్రీ విగ్రహం నుంచి సభాస్థలి అయిన ఎస్ఆర్అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానానికి చేరుతుంది.నయాబజార్ కళాశాల నుండి ప్రారంభమయ్యే మరో ప్రదర్శన పాత బస్టాండ్, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్‌పైగా సభాస్థలికి చేరుతుంది.ఈ ప్రదర్శనలకు సిపిఐ అగ్ర నాయకత్వం ముందుండనుందని ఆయన తెలిపారు.జెండా ప్రదర్శనలో జమ్ముల జితేందర్ రెడ్డి, యర్రా బాబు, ఎస్కే జానిమియా, మహ్మద్ సలాం, శింగు నర్సింహారావు, తోట రామాంజనేయులు, సీతామహలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## - మణుగూరు డిఎస్పి వి.రవీంద్రారెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14 :**

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ప్రతి వాహన డ్రైవర్ మద్యం సేవించి వాహనాలు నడపరాదని మణుగూరు డిఎస్పి వి రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఆటో డ్రైవర్లతో పాటు ఆర్టీసీ డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధన పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు రోడ్లమీద ఆటోలు నిలిపివేసి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. కారు నడిపే డ్రైవర్లలతో పాటు కారులో ఉన్న ప్రయాణికులు కచ్చితంగా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.






# నేడు సంక్రాంతి

## - ఇళ్ళ ముందు సంక్రాంతి రంగవల్లులు

## - ఆనందోత్సవాలతో భోగి మంటలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14:**



మండలంలోని ప్రజలు బుధవారం సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోనున్నారు.. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి



శోభ నెలకొంది. ఆయా గ్రామాల్లో పండగ హడావుడితో మూడు రోజులుగా సందడిగా మారాయి. ఆడపడుచులు, అల్లుళ్ళు రాకతో ఇల్లు కళకళలాడుతున్నాయి. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు బంధువులు గ్రామాల్లోకి చేరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి పిల్లలు పెద్దలు మైదానానికి చేరుకొని పతంగులు ఎగరవేశారు. అన్ని ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, జంతికలు,చక్రాలు అన్ని రకాల పిండి వంటలు తయారు చేసే పనిలో మహిళలు బిజీబిజీగా ఉన్నారు . ఇండ్ల ముందు అందమైన ముగ్గులు వేసేందుకు అన్ని రకాల రంగులు సిద్ధం చేసుకున్నారు. మండలంలోని ప్రజలు బుధవారం భోగి పండుగ ఘనంగా జరుపుకున్నారు. అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు. పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పినపాక నియోజకవర్గం లోని ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా జీవించాలని ఆయన కోరారు.

# ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం..

## - ప్రతి ఇంటికి డిప్యూటీ సీఎం భట్టి సంక్రాంతి శుభాకాంక్షలు లేఖలు పంపిణీ

**మణుగూరు, ప్రభాత వార్త, జనవరి14:**

ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు అర్హులైన ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు, మీ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థకు చెల్లిస్తుందని, ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అని, సంక్రాంతి పండుగను ప్రతి కుటుంబం మరింత ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని కోరుతూ



రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రతి ఇంటికి లేఖలను పంపిణీ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ లేఖలను బుధవారం మణుగూరు విద్యుత్ శాఖ అధికారులు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచితంగా పొందుతున్న లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్మెన్లు లైన్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 14 :**

మణుగూరు మండలం పగిడేరు శాంతినగర్ గ్రామంలో జై భీమ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారు విస్డం స్టడీ సెంటర్ వారు భీమ్ బాలోత్సవం నిర్వహించి బహుమతుల అందజేసినట్లు నిర్వాకులు బూర్గుల కరుణాకర్ భీమ్ బుధవారం తెలిపారు.



# రామాలయంలో సంక్రాంతి వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 14:** మొండికుంట గ్రామంలోని శ్రీ కోదండ రామచంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా సాయంత్రం 6 గంటల నుండి శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి భోగి పండ్లు పోసేటటువంటి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి మరియు అమ్మవారికి భోగి పండ్లు పోసి ఆ యొక్క భోగి ప్రసాదాన్ని పొందారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు అమరవాది రాహుల్ ఆచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా భోగి వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త:** చంద్రుగొండ మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకూ వాడవాడలా, వీధివీధిలో, ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేశారు. వయోభేదం లేకుండా, చలిని లెక్కచేయకుండా భోగి మంటల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అలాగే చిన్నపిల్లలపై ఆ భగవంతుడు భోగభాగ్యాలు ప్రసాదించాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భోగి పళ్లను చిన్నారులపై పోసి దిష్టితీశారు.






# గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 14:**



మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రోమోర్ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వాపురం సీఐ గూడా అశోక్ రెడ్డి, జగ్గారం సర్పంచ్ సున్నం తిరుపతమ్మ,ఉపసర్పంచ్ లంకెల రమేష్ హాజరయ్యారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం సందర్భంగా సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ,సంక్రాంతి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడమే కాకుండా మహిళల ప్రతిభను వెలుగులోకి తీసుకువస్తాయని,ముగ్గుల పోటీలు మహిళల సృజనాత్మకతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు.ముగ్గుల పోటీల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ విజేతలకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు.అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి పండుగ కానుకలు అందజేసి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ సంస్థ ఏరియా మేనేజర్ బాలకృష్ణ, స్టోర్ మేనేజర్ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ సంపత్, సున్నం రాంబాబు, కంసాని సత్యనారాయణ, చీమల వీరభద్రం, జగ్గారం వార్డు సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 14 :** అశ్వాపురం మండలం చవిటి గూడెం గ్రామం యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, పెద్దలు మాట్లాడుతూ యాదవుల చరిత్ర గురించి అలాగే మండలంలో యాదవ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని. అందరూ యాదవ కుటుంబాలు ఒకే బాటలో నడవాలని అందరూ కలిసికట్టుగా ఉండాలని ఒకరికి కష్టం వస్తే ఇతరులు సాయపడాలని మరియు ముందు ముందు రాబోయే రోజుల్లో కూడా మంచి కార్యక్రమాలు నెలకొల్పాలని, గ్రామంలోనే కాకుండా మండల స్థాయిలో కూడా ఇలాంటి వేడుకలు ఎన్నో జరగాలని వారు కోరారు.అనంతరం గ్రామాలలో కమిటీలు కూడా వేసుకోవాలని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పటిష్టంగా ఉండాలని రాబోయే ఎన్నికలు గాని ఇతర ఇతర కార్యక్రమంలో గాని కూడా అందరూ నిలబడి రాణించాలని వారు కోరారు. చవిటి గూడెం గ్రామం నుంచి మొట్టమొదటి ఈ క్యాలెండర్ ఆవిష్కరణ జరగటం ఎంతో సంతోషంగా ఉందని,చవిటి గూడెం మిగతా గ్రామాలకు ఒక ఆదర్శంగా నిలబడాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో యాదవ గొల్లలు యాదవ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇల్లందులో ఘనంగా పతంగుల పండుగ

**- ముఖ్య అతిథిగా మిస్టర్ వరల్డ్ రోహిత్ ఖండేల్వాల్**

ఇల్లందు, జనవరి 14 ప్రభాతవార్త:




మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఇల్లందు పట్టణంలో భారీ ఎత్తున పతంగుల పండుగ(కైట్ ఫెస్టివల్) నిర్వహించనున్నట్లు ఇల్లందు సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవం జనవరి 15, గురువారంఉదయం 10:30 గంటలకు స్థానిక జే.కే క్రీడా మైదానం, ఇల్లందులో జరగనుంది. ప్రత్యేక ఆకర్షణగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రముఖ మోడల్, మిస్టర్ వరల్డ్ 2016 విజేత రోహిత్ ఖండేల్వాల్ ముఖ్య అతిథిగా




హాజరు కానున్నారు. భారతదేశం నుంచి మొదటిసారిగా మిస్టర్ వరల్డ్ బిరుదు సాధించిన రోహిత్ రాకతో ఈ కార్యక్రమం స్థానిక యువతలో భారీ ఉత్సాహాన్ని నింపుతోంది. సంప్రదాయ పండుగలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పతంగుల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని జుగల్ కిషోర్ ఖండేల్వాల్ తెలిపారు. విద్యార్థులు, యువకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉత్సాహవంతులు తమకు ఇష్టమైన పతంగులతో సిద్ధంగా రావాలని, ఆకాశంలో రంగుల సందడితో పండుగ వేళను ఘనంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## సంక్రాంతి ప్రతి కుటుంబంలో వెలుగులు నింపాలి...

**- మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు**

చర్ల జనవరి 14( ప్రభాతవార్త ) :




సంక్రాతి పర్వదినం ప్రతి ఇంట వెలుగులు నింపాలని, ఆనందంగా జీవించాలని మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అన్నారు. మండలంలోని ప్రజలకు మాల మహానాడు నాయకులకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు మిత్రులకు బంధువులకు శ్రేయోభిలాషులకు తోటమల్ల గోపాలరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగలు కుటుంబ సభ్యులతో ఆనందోత్సహాల నడుమ సంక్రాంతి వేడుకలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రతి కుటుంబంలో ఈ సంక్రాంతి వెలుగులు నింపాలని అష్ట ఐశ్వర్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షి ంచారు. మండలంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు అధికారులు కసరత్తు...

**- మున్సిపాలిటీలో 28,830 మంది ఓటర్లు**

**- 48 పోలింగ్ కేంద్రాలు ఓటర్ల జాబితా సిద్ధం**

సత్తుపల్లి జనవరి 14 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వంత్వరలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించ తలపెట్టడంతో మున్సిపల్ అధికారులు ఆ దిశగా పట్టణంలో ఎన్నికల ఏర్పాట్లపై కసరత్ చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కె నరసింహ ఇప్పటికే ఈ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారితో సమావేశం నిర్వహించి, మున్సిపాలిటీలోని ఓటర్ల చేర్పులు, మార్పులు, పోలింగ్ బూతుల ప్రదేశాలు, తదితర వాటిపై చర్చించి అన్ని సిద్ధం చేసుకున్నారు. సత్తుపల్లి పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అయినా దగ్గర నుండి ఇప్పటివరకు మూడుసార్లు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. నాలుగోసారి జరగనున్న సత్తుపల్లి మున్సిపాలిటీ లోని 23 వార్డులలో అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ కే నరసింహ ప్రభాతవార్తకు చెప్పారు. మున్సిపాలిటీలోని మొత్తం ఓటర్ల సంఖ్య28830 ఓటర్లు ఉండగా, వీరిలో మహిళలు 15195 మంది అత్యధికంగా ఉన్నారు. తుది ఓటర్ల జాబితా అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారికి అధికారులు అందజేయడం జరిగింది. మున్సిపాలిటీలోని మొత్తం 23 వార్డులకు గాను ప్రతి వార్డుకి రెండు పోలింగ్ బూతులు చొప్పున13 వార్డులో అత్యధికంగా ఓటర్లు 2387 మంది ఉన్న దృష్ట్యా ఇక్కడ నాలుగు బూతులు ఏర్పాటు చేయాల్సి వచ్చిందని కమిషనర్ నరసింహన్ చెప్పారు. అన్ని పోలింగ్ బూతులలో ఓటర్లు తమ ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకుందేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు.



**- వార్డులు వారిగా ఓటర్లు వివరాలు.....**

ఒకటవ వార్డులో 1131 మంది ఓటర్లు గాను పురుషులు 558 స్త్రీలు 573, రెండో వార్డులు 1383 మంది గాను పురుషులు 654 స్త్రీలు 729, మూడో వార్డులో 1286 మంది ఓటర్లకు గాను పురుషులు 614 మంది స్త్రీలు 636 మంది, నాలుగో వార్డ్ లో 1193 మంది గాను పురుషులు 557 మంది స్త్రీలు 636 మంది, ఐదో వార్డులో 1167 మంది గాను పురుషులు 550 మంది స్త్రీలు 614 మంది, ఆరో వార్డులో 1026 మంది ఓటర్ల గాను పురుషులు 477 స్త్రీలు 549 మంది, ఏడో వార్డులో 1250 మంది గాను పురుషులు 588 మంది స్త్రీలు 662 మంది, ఎనిమిదో వార్డులో 1119 మంది ఓటర్లకు గాను, పురుషులు 529 మంది స్త్రీలు 590 మంది, 9వ వార్డులో 1274 మంది ఓటర్లకు గాను పురుషులు 579 స్త్రీలు 695 మంది, పదో వార్డులో 1197 మంది ఓటర్లకు గాను, పురుషులు 537 మంది స్త్రీలు 660 మంది, 11వ వార్డులో 1028 మంది ఓటర్లకు గాను, పురుషులు 469 మంది, స్త్రీలు 544 మంది, 12వ వార్డులో 1463 మంది ఓటర్లకు గాను, పురుషులు 680 మంది స్త్రీలు 783 మంది, 13వ వార్డులో 2387 మంది ఓటర్ల గాను, పురుషులు 1153 స్త్రీలు 1234 మంది, 14వ వార్డులో 1524 మంది ఓటర్లకు గాను, పురుషులు 695 మంది స్త్రీలు 829 మంది, 15వ వార్డులో 1352 మంది ఓటర్లకు గాను, పురుషులు 638 స్త్రీలు 714 మంది, 16వ వార్డులో 1221 మంది ఓటర్ల గాను పురుషులు 561 మంది స్త్రీలు 660 మంది, 17వ వార్డులో 1288 మంది ఓటర్లకు గాను పురుషుల 607 స్త్రీలు 681 మంది, 18 వ వార్డులో 1125 మంది ఓటర్లకు గాను, పురుషులు 541 మంది స్త్రీలు 584 మంది, 19వ వార్డులో 1177 మంది ఓటర్లకు గాను పురుషులు 558 స్త్రీలు 619 మంది, 20వ వార్డులో 1006 ఓటర్లకు గాను, పురుషులు 458 మంది స్త్రీలు 548 మంది, 21వ వార్డులో 1140 మంది ఓటర్ల గాను పురుషులు 559 స్త్రీలు 581 మంది, 22 అవార్డులో 929 మంది ఓటర్లకు గాను, పురుషులు 471 మంది స్త్రీలు 458 మంది, 23వ వార్డులో 1164 మంది ఓటర్ల గాను, పురుషులు 584 మంది స్త్రీలు 580 మంది వార్డులు వారిగా పై ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా 13వ వార్డులో 2387 ఓటర్లు ఉండగా, అతి స్వల్పంగా 22వ వార్డులో 929 మంది ఓటర్లు ఉన్నట్లు కమిషనర్ నరసింహన్ తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

ఇల్లందు అర్బన్, జనవరి 14, ప్రభాతవార్త:



మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ శుభాకాంక్షలు తెలియజేశారు... ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ, మకర సంక్రాంతి పర్వదిన సందర్భంగా ప్రతి కుటుంబ సుఖసంతోషాలతోని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.. ఆరుకాలం రైతులు కష్టించి శ్రమించిన ధాన్యం ఇంటికి చేరడంతో సంక్రాంతి పండుగ మొదలవుతుందని, భోగభాగ్యాలు తెచ్చే భోగితో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని, సకల సుఖాలు ఐరారోగ్యాలు ప్రసాదించే సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.. అందరూ క్షేమంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రజలందరి జీవితాల్లోకి నూతన కాంతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్టుగా హరిప్రియ తెలియజేశారు.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కోరం సురేందర్

టేకులపల్లి జనవరి 14 ప్రభాతవార్త :

టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ నాగేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కోరం మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి దూరమై ఉల్లాసం శార్దిక ఆరోగ్యం సొంతమవుతుందిని అన్నారు ఈ కార్యక్రమంలో మద్రాస్ తండా ఉప సర్పంచ్ జర్పుల లింగా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సినీ దర్శకుడు సాయిలు కంపాటి కలిసిన టేకులపల్లి వాసులు

టేకులపల్లి జనవరి 14 ప్రభాతవార్త :

రాజు వెడ్స్ రాంబాయి సినీ దర్శకుడు సాయిలు కాంపాటి జగదీష్ ని ఇల్లందు మండలం కొమరారం గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించిన ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, అంతోటి రాకేష్, ఎస్.కె నదీమ్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్, జనవరి 14 (ప్రభాతవార్త):

భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆశ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షి స్తూ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే జారె పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పంటలు పండే ఈ శుభ సందర్భంలో రైతాంగానికి మంచి దిగుబడులు, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కలగాలని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కోరారు.



అలాగే యువత విద్య, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, పిల్లలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఎమ్మెల్యే జారె ఆశాభావం వ్యక్తం చేశారు. భోగి పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. భోగి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపు కోవాలని కోరుతూ, మరోసారి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు జారె భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

అశ్వారావుపేట అర్బన్, జనవరి 14 (ప్రభాతవార్త):

సిపిఎం అనుబంధ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో మండలంలోని గుంటిమడుగు గ్రామంలో బుధవారం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ స్థానిక కుటుంబాలకు చెందిన



అమరులు సోడెం లక్ష్మయ్య, వర్సా రామారావు, బోడయ్య, వర్సా యెర్ర ముత్యాలు, బజారు, వెంకమ్మ ల జ్ఞాపకార్థం, మండల కార్యదర్శి ప్రసాద్ పర్యవేక్షణలో పలు పోటీలు నిర్వహించారు. వివాహితులు, బాలికల విభాగాల్లో రంగోలి, స్త్రీ పురుష, చిన్న పిల్లల విభాగాల్లో టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా జిల్లా నాయకులు బి చిరంజీవి, నందిపాడు సర్పంచ్ కూరం దుర్గమ్మ, స్థానిక వార్డు సభ్యురాలు వర్స ముత్తమ్మ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానిక శాఖా కార్యదర్శులు వర్సమేష్, వర్స సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో అయ్యప్ప జ్యోతి ప్రజ్వలన దర్శించుకుని తన్మయం చెందిన అయ్యప్ప భక్తులు

కామేపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త):

కామేపల్లి బస్టాండ్ సెంటర్ లో బుధవా రం రాత్రి అయ్యప్ప జ్యోతి ప్రజ్వలన కార్య క్రమాన్ని నిర్వహించారు.పవిత్ర పుణ్యక్షేత్ర మైన



శబరిమలైలో మకర జ్యోతి దర్శనం సందర్భంగా కామేపల్లి అయ్యప్ప భక్త మం డలి,మణికంఠ పీటం వారి ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధం గా జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు.ప్రజల ను తిలకించి అయ్యప్ప భక్తులు తన్మయం చెందారు.అయ్యప్ప నామస్మరణతో కామే పల్లి మారుమోగిపోయింది.ఈ కార్యక్రమం లో భాగం రామారావు, పోలూరి రామ చంద్రయ్య,కన్నమాల రాంబాబు,కన్నమా ల వెంకటేశ్వర్లు,కామా వెంకటేశ్వర్లు, అజ్మీర మహేందర్, దుంపటి ఉపేందర్, గుగ్గిళ్ల నిఖిల్, అమిరిబోయిన తిరుపత య్య,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లి ఆదినారాయణ మృతి తీరని లోటు

## సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు

కామేపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త): ;;

కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామా నికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నా యకులు అర్వపల్లి ఆదినారాయణ బుధ వారం మృతిచెందారు.వృద్ధాప్యంతో మృ తి చెందిన ఆదినారాయణ మృతదేహం పై సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయ ల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు పుచ్చకా యల కృష్ణ యాదవ్,పార్టీ జెండా కప్పి ని వాళు



లర్పించారు.ఆయన మృతి పట్ల తీ వ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగా ఢ సానుభూతిని వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్ర మంలో గ్రామ శాఖ కార్యదర్శి పుచ్చకాయ ల వీరనారాయణ,వార్డు మెంబర్ పుచ్చకా యల చిన్న వెంకటేశ్వర్లు, రైతు సంఘం నేతలు పుచ్చకాయల శ్రీను, పుచ్చకాయల కోటయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ,వం కాయలపాటి ప్రసాద్,లక్ష్మీనారాయణ, ఎర్రబోయిన నరసయ్య,వేముల శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.




# దమ్మపేటలో వైభవంగా భోగి సంబరాలు

దమ్మపేట రూరల్ జనవరి 14 (ప్రభాతవార్త :

మండల కేంద్రమైన దమ్మపేటలో భోగి పండుగను గ్రామస్తులు వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలోని మల్లారం రోడ్ లోని బంధన్





బ్యాంక్ సమీపంలోనూ, మల్లారం రోడ్, వాకింగ్ స్టార్స్, ప్రధాన కూడళ్లలో తెల్లవారుజామునే పెద్దలు, యువత, పిల్లలు భోగిమంటలను వెలిగించారు. వీధులు పండగ శోభతో వెలిగిపోయాయి.మహిళలు ముగ్గులు వేసి ,గొబ్బెమ్మలు పెట్టి ఆడి పాడారు, పెద్దలు సాంప్రదాయాల ప్రాముఖ్యతను యువతకు, పిల్లలకు వివరించారు. రైతులు కొత్త పంటకు కృతజ్ఞతగా భోగిని జరుపుకున్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని సహజ వస్తువులతోనే భోగిమంటలను ఏర్పాటు చేశారు. భోగి వేడుకలతో దమ్మపేట గ్రామం పండగ వాతావరణంతో కళకళలాడింది. భోగి శోభ సంక్రాంతికి శుభారంభంగా నిలిచింది. భోగి సంబరాలలో యువత ఉత్సా హంగా పాల్గొన్నారు

# ఆనందోత్సాహాలతో భోగ భాగ్యాల భోగి

దమ్మపేట, జనవరి 14 (ప్రభాతవార్త):

మూడు రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతిలో భాగంగా బుధవారం తొలి రోజు భోగి పర్వదినాన్ని దమ్మపేటలో ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే లేచి భోగి మంటలు వేసుకొని మంగళ స్నానాలాచరించి దైవ దర్శనం చేశారు. మరో వైపు మహిళలు తమ వాకిళ్లలో అందమైన ముగ్గులు వేశారు. పిండి వంటలు తయారు చేసుకొని విందులు ఆరగించారు. బంధువులతో గృహాల్లో సందడి నెలకొంది. సాయంత్రం పిల్లలకు భోగి పండ్లు పోసి అక్కడక్కడా బొమ్మల కొలువు నిర్వహించారు. మహిళలు, యువతులు, ముత్తైదువులను ఆహ్వానించి నోములు, పసుపు, కుంకుమలు వాయినాలుగా పంచుకున్నారు. దమ్మపేటలో యువత పెద్ద ఎత్తున భోగిమంటల వేసుకొని సందడి చేశారు.



# శ్రీరాంపురంలో మొక్కలు నాటిన మంత్రి తుమ్మల

## మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు

దమ్మపేట, జనవరి 14 (ప్రభాతవార్త):

దమ్మపేట మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం మొక్కలు నాటారు. శ్రీరాంపురం గ్రామ సమీపంలో గ్రామస్తులు వాకింగ్ ట్రాక్ కోసం ఏర్పాటు చేసుకున్న రోడ్డుకు ఇరువైపులా మంత్రి తుమ్మల మొక్కలు నాటడం జరిగింది. వేసిన ప్రతి మొక్క బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గ్రామ సర్పంచుకు, గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు సున్న రత్నారావు, దొడ్డ ప్రసాదు, పైడి వెంకటేశ్వరరావు, నాగప్రసాద్, అచ్యుతరావు తోపాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు, శ్రీరాంపురం గ్రామస్తులు పాల్గొన్నారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన పలువురు: భోగి పండుగను పురస్కరించుకొని పలువురు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలుసుకున్నారు. దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలోని తుమ్మల స్వగృహంలో అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల నాయకులు కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# పల్లెల్లోసంక్రాంతి శోభ

**సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మె**

**భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు**

**పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు**

**సాంప్రదాయ వస్త్రాల్లో యువతీ యువకులు సందడి**

*వైరా రూరల్ జనవరి 14 ప్రభాతవా*

వైరా మండలంలో పండగ కళతోపల్లెలుకళకళలాడుతున్నాయి రంగురంగుల ముగ్గులు వాకిట్లో గొబ్బిళ్ళు కోడిపందాలు హరిదాసుల కీర్తనలు గాలిపటాలు దూడూ బసవన్నల ఆటల పాటలతో గ్రామాల్లో ఉత్సవ వాతావరణ సంతరించుకున్నాయి. ఇంటింటి అరిసెలు శకినాలు బూరెలు, గారెలు మురుకులు వంటి సాంప్రదాయ పిండి వంటకాలు కుంకుమలు వెదజల్లాయి. మూడు రోజులు సంక్రాంతి పండగలో భాగంగా భోగి పండుగ బుధవారం జరుపుకున్నారు. జనవరి 15న మకర సంక్రాంతి 16వ తారీకు కనుమ పండుగ ఘనంగా నిర్వహించనున్నారు భోగి పండుగ రోజు ఉదయం భోగి మంటలతో పండుగ ప్రారంభమైంది పండుగలకు తోడు మరో రెండు రోజులు అదనపు సెలవులు రావడంతో పట్టణాల్లో నివసించేవారు విద్యార్థులు ఉద్యోగాలు వ్యాపారల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సమేతంగా పల్లెలకు చేరుకున్నారు. సంక్రాంతి వ్యవసాయదారిత పండుగ కావడంతో ఈ సమయంలో పొలాల నుంచి వచ్చిన ధాన్యం ఇంటికి చేరుతుంది చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందించారు కొత్త బియ్యంతో నేరుగా అన్నం వండకుండా బెల్లం కలిపిన పరమాన్నం అప్పాలు అరిసెలు శకినాలు వంటి పిండి వంటలు తయారు చేయడం సాంప్రదాయం కొత్త బియ్యంతో పొంగలి చేసే నైవేద్యం సమర్పించారు. సంక్రాంతి పండుగలు నువ్వులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది నువ్వులు శరీరానికి వేడి కలిగించే గుణం కలిగి ఉండటంతో ఈ కాలానికి అనుకూలమైన ఆహారంగా భావిస్తారు. మారుతున్న కాలానికి తగ్గట్టు నిత్యజీవితంలో పనులుతో బిజీగా ఉండే ప్రజలకు సంక్రాంతి పండుగ ప్రశాంతత న అందిస్తుంది ఆడపడుచులు కొత్త అల్లుళ్లు కొత్తగా పెళ్లి అయిన దంపతులు పల్లెలకు చేరడంతో కుటుంబాలు ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి ముగ్గుల పోటీలు ఆటపాటలు సాంప్రదాయ వస్త్రధారణతో యువతీ యువకులు సంక్రాంతి సంబరాలను అంబురాన్ని అంటే లాగా జరుపుకుంటున్నారు లంగా వోణీలు అమ్మాయిల అందాలతో ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకంగా నిలిచింది



## సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**ముగ్గుల పోటీలు సంస్కృతి ఐక్యతను బలోపేతం చేస్తాయి**

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత.**

*వైరా రూరల్ జనవరి 14 ప్రభాతవార్త*

ముగ్గుల పోటీలు గ్రామీణ సంస్కృతి, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. వైరా మండలం పాలడుగు సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రధమ బహుమతి కేసగాని రజని, రెండోవ బహుమతి వడ్డెబోయిన వెంకటలక్షి  ్మ, మూడోవ బహుమతి అరెపల్లి అనూష, నాల్గవ బహుమతి కేసగాని కవిత సాధించారు, పాల్గన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గ్రామంలోని మహిళల్లో ఐక్యత పెరగడానికి ముగ్గుల పోటీలు దోహదం చేస్తాయని అన్నారు. మహిళలను ప్రోత్సహిస్తూ మంచిని బోధించే సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మహిళల సృజనాత్మకతను వెలికి తీయడానికి, మహిళల్లో చైతన్యం పెంచడానికి, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికీ ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బాజోజు రమణ, షేక్ మజీద్, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, పాలడుగు సర్పంచ్ గద్దల నరసింహారావు, ఉప సర్పంచ్ ఓర్సు సూజాత, గ్రమ శాఖ కార్యదర్శి షేక్ మజీద్ బీ, సిపిఎం వార్డ్ మెంబర్ షేక్ రేహనా బేగం, షేక్ రఫీ, షేక్ అబ్దుల్ రహీం, షేక్ మోలాలి, షహనాజ్ పాల్గొన్నారు.



## గంగిరెద్దు ఆటతో.. హరిదాసుల కీర్తనలతో..

**ఆనందోత్సాహాల నడుమ**

**సందడిగా భోగి మంటలు**

**వేడుఉత్సాహంగా కేరింతలు తొక్కిన యువత**

**భోగి మంట చుట్టూ తిరుగుతూ నృత్యాలతో సందడి**

*వైరా టౌన్ జనవరి 14 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు రావూరి శబరినాథ్ ఆధ్వర్యంలో. సంక్రాంతి పండుగ లో భాగంగా.. బుధవారం తెల్లవారుజామున నిర్వహించిన భోగిమంటలు వేడుక అంగరంగ వైభవంగా సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు హాజరయ్యారు.పిడకలు వేసి భోగి మంటలు కార్యక్రమాన్ని ప్రారంభించారు.సంక్రాంతి మూడు రోజుల పండుగలో భాగంగా తొలి రోజు భోగి వేడుకల సంబరాలు వైరాలోని గాంధీ చౌక్ లో అంబరాన్ని తాకాయి.ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో మహిళలు యువతులు యువకులు పురుషులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. భోగిమంటల వేడుక సాంప్రదాయ బద్ధంగా సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా కొప్పురావూరి శబరినాథ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.భోగి మంటలు వేసి దాని చుట్టూ మహిళలు యువకులు యువకులు చిన్నారులు పెద్దలు నృత్యాలు వేసి సందడి చేశారు.వ్యాపారాలు ఉద్యోగాల నిమిత్తం స్వస్థలాన్ని విడిచి వెళ్లి పండుగ సందర్భంగా ఇంటికి వచ్చిన ఇతర ప్రాంతాల్లో ఉండే వారు కూడా ఈ కార్యక్రమంలో హాజరై సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. హరిదాసుల కీర్తనలు గంగిరెద్దు ఆటతో హరిదాసుల పాటతో భోగిమంటల వేడుక ఆధ్యాత్మిక శోభను అలుముకుంది.డు డు బసవన్నలు హరిలో రంగా హరి అంటూ దీవించే హరిదాసులు సన్నాయి డోలు వాయిద్యాలు తో అనుగుణంగా ఆడే గంగిరెద్దులతో భోగిమంట వేడుక నేటి తరానికి సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే విధంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు లయన్స్ క్లబ్ పెద్దలు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పెద్దలు ఈ కార్యక్రమానికి హాజరై వేడుకను తిలకించారు.ఈ కార్యక్రమంలో కొప్పురావూరి కృష్ణమూర్తి కొప్పు రావూరి ఝాన్సీ రాణి, కొప్పురావూరి ప్రవళిక, మిట్టపల్లి నాగి, యండ్రపుడి శివశంకర్, నాయుడు వరుణ్, మాలే ఉదయతేజ, కొణతాలపల్లి సుజిత్, సుగ్గల విజయ్, వనమా చిన్ని, రంగా సింహాద్రి, కొల్లా రాంబాబు,నూకల



వాసు, వేముల కిషోర్, తెల్లాకుల సందీప్,వీరంశెట్టి సీతారాములు, నంగల మాధవి మిట్టపల్లి మహాలక్షి  ్మ, మోనిక, అనూష మిట్టపల్లి సౌమ్య, వనమా రూప పాల్గొన్నారు.




## తెలగారంలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

*తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తెలగారం గ్రామంలో కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించగా



విజేతలకు తెలగారం సర్పంచ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ముగ్గులతో ఆడపడుచులకు ప్రాముఖ్యతనిచ్చేదిగా ఉంటుందని, సరదాగా ప్రతి ఒక్కరు ముగ్గుల పోటీల్లో సాంప్రదాయాలను ప్రజలకు అందించడం కోసం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భుక్యా కాళోజి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి, ఉప సర్పంచ్ సిలువేరు నరసింహారావు, తూము నరసింహారావు, వారాల అజయ్, తూము అనంతరావు పాల్గొన్నారు.

## చిన్నారులకు రేగిపండ్లు వేసి ఆశీర్వదించిన దగ్గుల

*తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని తల్లాడ పట్టణ బీఆర్ఎస్ మాజీ



అధ్యక్షుడు దగ్గుల శ్రీనివాసరెడ్డి మనుమరాళ్ళకు రేగిపండ్లు పోసి ఆశీర్వదించారు. భోగి సందర్భంగా పిల్లలను ఆశీర్వదిస్తే శుభం కలుగుతుందనే భావనతో కుమారుడు ఉమేష్‌రెడ్డి, సింధు దంపతుల కుమార్తె పుల్లారెడ్డి, సౌమ్యారెడ్డి దంపతుల కుమార్తెలను తాతయ్య అయిన శ్రీనివాసరెడ్డి, లలితకుమారి దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద నాన్నలు దగ్గుల నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ పెరిక

*తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణంలో బుధవారం జరిగిన భోగి వేడుకల్లో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ కమిటి సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొక్కా సత్యనారాయణ, కృష్ణార్జున్, దగ్గుల అప్పిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## వార్డుల్లో పర్యటించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్..

సత్తుపల్లి జనవరి 14 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల్లో నిర్వహించాలని ఏర్పాట్లు చేయటంతో బీఆర్ఎస్ నాయకులు సైతం తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2,6,7,9,వ వార్డులాలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యసూచన మేరకు సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ సంక్రాంతి భోగిపండుగ పర్వదినాన్నిపురస్కరించుకొని బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు మున్సిపాలిటీలో సిద్ధమైన ఓటర్ల జాబితాను పార్టీ నాయకులకుఅందజేశారు. ఇంటింటికీ వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. ఓటరులతో ముఖాముఖి కలిసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ కార్యదర్శి మల్లూరి అంకం రాజు, నాయకులు మాధురి మధు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, పుచ్చ వెంకటేశ్వరరావు, అక్షి ంతలు చంటి, మానుకోట జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా వృద్ధులకు చీరలు పండ్లు పంపిణీ

వేంసూర్, జనవరి 14, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా వేంసూరు వృద్ధుల శరణాలయంలో బుధవారం రోజు వృద్ధులకు తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి సంబారు సత్యనారాయణ చీరలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు బొంతు. భాస్కరరావు, మండల అధ్యక్షుడు భీమిరెడ్డి మురళీ,కృష్ణారెడ్డి,మహిళా కార్యదర్శి బొంతు.విజయలక్ష్మి ్మ,నాయకులు బిట్ర మధుసూదన్ రావు, షేక్ బోలా తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్రాంతి సంబరాలు



**కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో భోగి పండుగ సందర్భంగా ఏకు మంటలు ప్రజలందరి జీవితాల్లో భోగభాగ్యలతో పాటుగా సుఖసంతోషాలను అందిచాలని ప్రతి ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో ఈ పండుగ కుటుంబం లో అందరూ సంతోషంగా సాగాలని కోరుకుంటూ భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకిత రామారావు, సత్యవతి దంపతులు, కాకిత శ్రీనివాసరావు దంపతులు, సత్య మాణిక్యరావు దంపతులు, కాకితో మోనిక సన్స్, కాకితో పని కుమార్, భుక్యా యువతేజ రాథోడ్, భూక్య యువకిరణ్ రాథోడ్, కాకిత అక్షయ్ దీక్షి త, హిమ తేజ, విష్ణుసన్స్, కాకితో పని కుమార్, మొదలైన వారు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:





కల్లూరు శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్దంగా అత్యంత వేడుకగా ఘనంగా గోదాదేవి కళ్యాణం బుధవారం కన్నుల పండుగ జరిగింది. .గోదాదేవి, శ్రీరాముడి విగ్రహాలను పూలతో, పట్టు వస్త్రాలతో అలంకరించి, తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక మండపంలో వేద మంత్రోచ్చారణలతో కళ్యాణ వైభవాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం గరుడ వాహనంపై గోదాదేవి శ్రీరాముని పురవీధుల్లో ఊరేగించడం జరిగింది. తదుపరి 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ దంపతులు, దార రమేష్ దంపతులు, బయ్యారపు నరేందర్ దంపతులు, లక్కినేని రఘు, చింతపల్లి నరసింహారావు, బుర్రి వెంకటరామయ్య, తోట సుబ్బారావు నాగమణి దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు డాక్టర్ రెడ్డి శ్రీనివాస్ రావుకి ఘన సన్మానం

కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:



మలేషియా యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామానికి చూడ2చిన రెడ్డి శ్రీనివాసరావును బుధవారం సన్మానం చేయడం జరిగింది. చిన్నకోరుకొండి గ్రామ పెద్దలు, యువజన నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, పలువురు డాక్టర్ రెడ్డి శ్రీనివాసరావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గీతా నారపరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ రెడ్డి సుబ్బారావు, పగడాల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రెడ్డి తిరుపతిరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, రెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ తోట కనకారావు, చినాల వెంకటేశ్వరరావు, తోటకూర శేషగిరిరావు, వడ్లమూడి కృష్ణమూర్తి, ఇంటి తిరుపతిరావు, ఇంటి శ్రీనివాసరావు, మాదుల్లా రాములు, రిటైర్డ్ డి ఈ చిన్న పుల్ల దాస్, కంభంపాటి రామారావు, నామ శేషయ్య, ఉప్పి నాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థి కోమటి ప్రవీణ్‌కు ప్రశంసా పత్రం అందజేత




**కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త:** మల్లారెడ్డి యూనివర్సిటీలో ఏజీబీఎస్సీ చదువుతున్న కల్లూరు మండలంలోని పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కోమటి ప్రవీణ్ కు శాస్త్రవేత్తలు బుధవారం ప్రశంస పత్రం అందజేశారు. హైదరాబాద్ లోని రాష్ట్రపతి నిలయంలో ఈనెల 8 నుండి 13 తారీకు వరకు సైన్స్ కోర్సులపై నిర్వహించిన కౌన్సిలింగ్ విధానంలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వ్యవసాయ విద్యా విధానం, ఉద్యానవనం, పాల ఉత్పత్తి, మత్స్య పెంపకం కోర్సులపై ప్రవీణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, వినూత్నంగా అవగాహన కల్పించినందుకు గాను శాస్త్రవేత్తలు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.




## సత్తుపల్లి సరిహద్దుల్లో కోడిపందాలుపై పోలీసులు గట్టి నిఘా..

### - డ్రోన్ కెమెరాలతో నిఘా ముమ్మరం...

సత్తుపల్లి జనవరి 14 ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ పర్వదినం సందర్భంగా మూడు రోజులపాటు పల్లెల్లో సరదాగా సంతోషంగా జరుపుకునే ఈ పండగలో కోడిపందాలు పేకాట జూధాలు లాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా గట్టి నిఘ ఏర్పాట్లు చేపట్టారు. ఖమ్మం సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ ఐపీఎస్ పర్యవేక్షణలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో సిబ్బంది సరిహద్దుల్లో ముమ్మరగాస్తీలు ఏర్పాటు చేసి పిట్రోలింగ్ చేస్తున్నారు. కోడిపందాలు పేకాట లాంటి కార్యక్రమాలకు పాల్పడకుండా అడ్డుకట్ట వేసేందుకు గత వారం రోజుల నుంచి పోలీసులు వీటిపై గట్టిగా ఏర్పాటు చేశారు. ప్రతి యాట సంక్రాంతి పండగ మూడు రోజులు ఆంధ్ర ప్రాంతంలో అనుమతుల తోటి కోడిపందాలు పేకాట లాంటి కార్యక్రమాలు జోరుగా సాగుతుంటాయి. సత్తుపల్లిపూర్తిగా ఆంధ్ర సరిహద్దుకావటంతోకోడిపందాలు పేకాట లాంటి వాటికి తెలంగాణప్రాంతంలో కూడా కొనసాగుతాయోఅని పోలీసులు వీటిని ముందు జాగ్రత్తగా కట్టడం చేయటానికి నిమగ్నమయ్యారు. ఆంధ్ర సరిహద్దు గ్రామాలైన గంగారం, కృష్ణాపురం, తుంబురు, సదా శివుని పాలెం, గ్రామాల్లో, కిష్టారం, యాతాలకుంట , తోటలలో,అడవిలో సీఐ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ఎస్సై వీరప్రసాద్ చౌదరి,సిబ్బందితో సంక్రాంతి పండగ తొలిరోజైన బుధవారం డ్రోన్ కెమెరాల సహాయంతో కోడిపందాలు జరుగుతున్న స్థావరాలను ఈ కెమెరా సహాయంతో గుర్తించే ప్రయత్నంలో నిమగ్నం అయ్యారు. ఈ డ్రోన్ కెమెరా సహాయంతో దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఎక్కడైనా సరే కోడిపందాలు పేకాట లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలుజరుగుతున్నట్లుగా గుర్తించి అట్టి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు కోడిపందాలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తుమ్మలపల్లి శ్రీహరి బుధవారం ప్రభాతవార్తకు చెప్పారు. ఆంధ్రకు తరలి వెళ్ళిన పందెం రాయుళ్లు..తెలంగాణ ప్రాంతంలో కోడిపందాలకు పోలీసులు అనుమతులు ఇవ్వకపోవడంతో సరిహద్దున గ్రామాలైన చింతంపల్లి, రాఘవాపురం, మల్లేశ్వరం, జనార్ధనపురం, రాయి గూడెం కాకర్ల, తదితర గ్రామాలకు తెలంగాణ ప్రాంతానికి చెందిన పందెం రాయుళ్లు సంక్రాంతి భోగి పండుగ తొలిరోజైనా పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. తొలిరోజు తెలంగాణ పోలీసులు ప్రయత్నం ఫలించింది.



## భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అహ్వాన పత్రికను అందజేసిన భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు

*నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:*

ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరగనున్న భక్తరామదాసు జయంతి ఉత్సవాలకు రావాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు



భట్టి విక్రమార్కకు భక్త రామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాదు రాధాకృష్ణమూర్తి ఆహ్వాన పత్రికను అందజేశారు. బుధవారం హైద్రాబాద్ నుంచి మధిర వెళ్తున్న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు పైనంపల్లి టోలేట్ వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్త రామదాసు విద్యుత్ కళా పీఠం ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మూడు రోజులపాటు నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరిగే భక్త రామదాసు జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని వారు కోరారు. భక్త రామదాసు జయంతి ఉత్సవాల ఏర్పాట్లు, జరిగే సాంస్కృతిక కార్యక్రమాలను వారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని రమేష్ బాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల బాబి, భక్త రామదాసు విద్యుత్ కళాపీఠం అధ్యక్షుడు సాదు రాధాకృష్ణమూర్తి, ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవీప్రసాద్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేత

*నేలకొండపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:*

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆరెగూడెం గ్రామ నందు బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆ



గ్రామ సర్పంచ్ వడ్డే విశాల బహుమతులను అందజేశారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన ప్రథమ విజేత సుజాత, ద్వితీయ విజేత గొలుసు పవిత్ర, తృతీయ విజేత వీనింద్ర, చతుర్ధ విజేత ధనమ్మ, పంచమ విజేత స్వర్ణ లకు బహుమతులను అందజేశారు. కాగా, ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న 110 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామ సర్పంచ్ వడ్డె విశాల, వార్డు సభ్యురాలు గొలుసు మణి, గోరంట్ల అనంత లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైరా లో ఘనంగా భోగి పండుగ కార్యక్రమం

### చిన్నారులకు భోగి పండ్లు పోసిన దంపతులు

*వైరా టౌన్ జనవరి 14 (ప్రభాతవార్త);;*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులో భోగి సందర్భంగా అక్కిశెట్టి రవితేజ ప్రియాంక దంపతుల కూతురు చిన్నారి అక్కిశెట్టి జ్ఞాన నిహన్యాకు భోగి పండ్లు పోసి చిన్నారిని దీవించారు.ఈ భోగి పండుగ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని చిన్నారి జ్ఞాన నిహాన్యా ను దీవించారు. ప్రతి సంవత్సరం భోగి సందర్భంగా జరిగే భోగిపండ్ల కార్యక్రమం వైరాలో ఘనంగా నిర్వహించారు.పలు ప్రాంతాల్లో ఈ భోగి పండ్ల కార్యక్రమం కన్నుల పండగ జరిగింది



## అంగరంగ వైభవంగా భోగి పండుగ వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 14, ప్రభాతవార్త:*

భోగి పండుగ వేడుకలు బుధవారం నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాల నందు అంగరంగ వైభంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే గ్రామాలలో యువకులు, మహిళలు, పురుషులు అత్యంత ఉత్సాహంగా భోగి వేడుక ఉత్సవాలు చేపట్టారు. నేలకొండపల్లి లోని పలు



దేవాలయాలలో శ్రీగోదాదేవి కళ్యాణం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.కొరట్లగూడెం గ్రామం నందు భోగి మంటల వద్ద యువకులు, పెద్దలు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, గ్రామ పెద్దలు కొత్తపల్లి సుబ్బారావు, కొత్తపల్లి సాయి, గడిపల్లి నవీన్, షేక్ సైదా, షేక్ మహబూబ్, పాషా, గడిపల్లి శ్రీను, షేక్ లాల్ పాషా,. షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి గ్రామం నందు జరిగిన సంబురాలలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ రాయపూడి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమాలలో యువకులు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జోగ్గూడెం సర్పంచ్ భూక్య సైదమ్మ లక్ష్మణ్ కు ఘన సన్మానం

*కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం జోగ్గూడెం సర్పంచ్భూక్య సైదమ్మ లక్ష ్మణ్ ను బుధవారం ఘనంగా సన్మానించారు.సిపిఐ ఎంఎల్ప్రజాపంథ జిల్లా



నాయకులు గుగులోత్ తేజ నాయక్ శాలువా కప్పి సత్కరించారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైదమ్మ లక్ష ్మణ్ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో సత్కరించడం జరిగింది.పం చాయతీ అభివృద్ధికి,ప్రజలకు అవసరమై న మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారని వారు ఆశాభావాన్ని వ్యక్తం చే శారు.




## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### 25న బహిరంగ సభకు మహిళలు కదిలి రావాలి

### ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత

*వైరా టౌన్ జనవరి 14 (ప్రభాతవార్త)*

హైదరాబాద్ లో జరిగే ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జనవరి 25న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు భారీగ తరలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల



రజిత అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రెచర్ల బజార్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ నాయకురాలు మాడపాటి సుజాత ఐద్వా జెండాను ఎగురవేశారు. అనంతరం సభలో గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మహిళపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్షతకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం ఐద్వా పోరాడుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు ఐద్వా చీర ధరించి భారీగా తరలివచ్చి ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కంసాని మల్లికాంబ, కట్ల ఆశ, మాడపాటి రమ, పువ్వాడ సరోజిని, గూడపాటి శ్రీజ, గూడపాటి మయూక, దర్గాబి, రేచర్ల రాణి, కొమరనేని భానుమతి, పొడపాటి లక్షి ్మ, ఐలూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలలో అద్భుతం..

### మకర జ్యోతి రూపంలో భక్తులకు దర్శన మిచ్చిన మణికంఠుడు.

*ఏన్కూరు, జనవరి 14, ప్రభాతవార్త :*

కేరళ రాష్ట్రంలోని శ్రీ శబరిమల అయ్యప్ప స్వామి క్షేత్రంలో అద్భుత ఘటం చోటుచేసుకుంది.శ్రీ అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం కోసం అయ్యప్ప స్వా మి భక్తులు 41 రోజులు పాటు నియమ నిష్టలతో మాల ధరించి.. అయ్యప్ప స్వా మికి పూజలు చేసిన స్వాములతో..జయ జయ ద్వానాలతో కేరళ కొం డలు మారు మ్రోగి పోయాయి.మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించు కొని పంచగిరిలోలోని బుధవారం రాత్రి పొన్నంబల మేడు కొండలపై గం 6:4 0 నిమిషాలకు దివ్య జ్యోతి స్వరూపం(మకర జ్యోతి) మూడుసార్లు అయ్య ప్ప స్వామి భక్తులకు దర్శనమిచ్చింది. మకరజ్యోతి దివ్యదర్శనం చూసేందు కు భక్తులతో శబరి గిరిలు అయ్యప్పశరణు ఘోషతో మారుమ్రోగినాయి.మ కర జ్యోతి దర్శనం కోసం దేశం నలు మూలల నుంచి లక్షలాది మంది అయ్య ప్ప స్వామి భక్తులు..అయ్యప్ప స్వామి సన్నిధానము..పంబ..ఇలువంకల్ వం టి ప్రాంతాలకు చేరుకున్నారు.దీంతో ఆప్రాంతాలకు చేరుకున్న భక్తులుఅయ్య ప్ప నామస్మరణతో మారు మ్రోగినాయి.అంతముందు పందలం రాజప్రసాదం నుంచి వచ్చిన తిరువాభరణాలను అయ్యప్ప స్వామికి అలంకరించిన అనం తరం నిర్వహించిన మహా హారతి సమయంలో అయ్యప్ప స్వామి జ్యోతి సా క్షాత్కరించడంతో భక్తులు తన్మయత్వంతో స్వామియే శరణం అయ్యప్ప అం టూ..శరణు ఘోష చేశారు.



# వైభవంగా గోదా రంగనాధుల కల్యాణం

**ఖమ్మం కల్చరల్, జనవరి 14 ప్రభాతవార్త**

ధనర్మాసంలో చివరి రోజు వచ్చే గోదారంగనాధుల కళ్యాణోత్స వం బుధవారం ఖమ్మం నగరంలోని పలు వైష్ణవాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రధాన కార్యక్రమం నగరంలోని త్రీటౌన్ పరిధిలోని రంగనాయకుల గుట్టపై కొలువై ఉన్న శ్రీలక్షి ్మ రంగనాథ స్వామి దేవాలయంలో జరిగింది. ముందుగా విష్వకేస పూజ పుణ్యాహావాచనం. మంగళ సూత్రధారణ, తలంబ్రాలు మొదలైన కార్య క్రమాలతో కళ్యాణ క్రతువు కన్నులపండువగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీరంగనాథ కోలాట మండలి ఆధ్వర్యంలో భక్తులు కోలాటం నిర్వహించారు. స్వామి వారు, అమ్మవార్లకు పూలమాలల మార్పిడి ఘట్టంలో అర్చకులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. కళ్యామహోత్స వానికి పలువురు ప్ర ముఖులు వైష్ణసాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ. శ్రీధరాచార్యులు, బూరుగడ్డ వెంకట కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించగా అర్చకులు బూరగడ్డ ఆచార్య సాందీప్ పవన్కు మార్ కళ్యాణంలో సహకరించారు. అదే విధంగా కమాన్ బజార్ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, మామిళ్ళగూడెం శ్రీలక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆల యం, ప్రభాత్ టాకీస్, శ్రీసీతారామ చంద్రస్వామి వారి ఆలయం పర్ణశాల రామాలయం. ఎన్ఎస్సి



పి శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయం, శ్రీవెంకటే శ్వరస్వామి గోశాల ఆలయంతో పలు వైష్ణవా లయాల్లో గోదాదేవి కళ్యాణం కన్నుల పండువగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గాంధీచౌక్ రామ మందిరం లో కూడా గోదాకళ్యాణం నేత్రపర్వంగా నిర్వహిం చారు. వేదాంతం ఫణికుమారా చార్యులు అమ్మ వారి క్రతువులో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, జూలకంటి సతీష్ కుమార్, చిన్ని జయ నాగేశ్వరరావు, గన్నారపు శ్రీనివాసరావు, గరినే రవికుమార్, బొడ్ల వెంకటరమణ, చౌడవరపు నాగేశ్వరరావు, కాకరపర్తి వినయ్, కృష్ణమోహన్, రామారావు దంపతులు, అర్చక స్వాములు



ప్రసాద్, ఆనంద్, పండు స్వామి, శ్రీ రంగనాథ భక్తబృందం సభ్యులు, ఈడే శ్రీనివాసరావు, అశోక్, తిరుప్పావై కరిగిరి శ్రీరంగనాథ మహిళా గోష్టి సభ్యులు, జయశ్రీ, పెరుమాళ్ళ భార్గవి స్థానిక భక్తులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు

**ఖమ్మంలో లక్షలాది మందితో**

**భారీ బహిరంగ సభ**

**మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో**

**గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**

**ఎంఎల్ఏ కూనంనేని**

**సాంబశివరావు**

**కొత్తగూడెం, జనవరి 14 ప్రభాతవార్త:**

సిపిఐ శత వసంతాల సాక్షి గా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్ళ కూడా ముందుకు సాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిబ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న



పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టుల ఐక్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్ళ పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుం దని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష ్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్షీ ్మ, కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మధిర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టితో కృషి

**రూ.15 కోట్లతో మధిర పట్టణ అభివృద్ధి పనులు**

**భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**మధిర, జనవరి 14 ప్రభాతవార్త**

మధిర పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో 15 కోట్ల తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ భోగి పండుగ నాడు మధిర పట్టణ అభివృద్ధి కోసం రూ.15 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిర పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పన లక్ష ్యంగా ప్రజా ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఓ ఏ. శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మధిర మునిసిపల్ కమీషనర్ అరిగెలసంపత్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ మహేష్ బాబు, మధిర మండల తహసీల్దార్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ, యన్నం కోటేశ్వరరావు యన్నం రజిని, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం బెజవాడ రవిబాబు రంగా శ్రీనివాసరావు, స్థానిక నాయకుడు దోర్నాల రవి పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో భోగి మహోత్సవం

**ఖమ్మం కల్చరల్, జనవరి 14 ప్రభాతవార్త:**



మకరసంక్రాంతి సందర్భంగా భోగి పర్వదినం నాడు బుధవారం నగరంలోని శ్రీభ్రమరాంబ సమేత గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా భోగి మహోత్సవాన్ని జరిపారు. దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భోగి పండ్లు, బియ్యంతో స్వామి వారికి పూజలు చేశారు. అశేష భక్తులు . హరతులతో స్వామి వారికి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అర్చకులు దాములూరి వీరభద్ర శర దాములూరి కృష్ణశర్మలు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ చుండూరి రామ కోటేశ్వరావు భక్తబృందం పాల్గొన్నారు..




## స్వాతంత్ర సమరయోధుడు దీవెల వెంకయ్య మృతి

**నివాళులర్పించిన రాంరెడ్డి గోపాల్ రెడ్డి వెంకయ్య మృతి తీరని లోటు**

**బీజేపి నేతలు అమిరినేని వెంకటేశ్వర్లు, భాగం రంగారావు, భూక్య శ్రీను నాయక్**

*కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయో ధుడు దీవెల వెంకయ్య (96) బుధవారంమృతి చెందారు.అందుకు సంబంధించి న వివరాలు బాధిత కుటుంబీకులు,గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.వెంకయ్య గత రెండు రోజులుగా అస్వస్థ తకు గురి అయ్యాడు.ఈ క్రమంలోనే తుది శ్వాసను విడిచారు.ఆయన సామాజిక,అ భివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు తన స్వస్థలంలో రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి లక్షల రూపాయలు విలువైన భూమిని ఉచితం గా అందజేశారు.ఆయనకు భార్య,నలు గురు కుమార్తెలు,కుమారుడు కలరు. వెంకయ్య



మృతదేహంపై తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపీ టీసీ నల్లమోతు లక్ష్మయ్య,బీజేపి రాష్ట్ర నాయకులు అమిరినేని వెంకటేశ్వర్లు,భా గం రంగారావు,భూక్య శ్రీను నాయక్,జి ల్లా సీనియర్ నాయకులు పోలూరి రామ చంద్రయ్య,కొమ్మినేని భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు జరపల రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకయ్య మృతి తీరనిలోటని,వారి సేవ లు మరువలేనివని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అనంతరం కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు వెంకయ్య మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ కె పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న నాయక్, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి హరి నాయక్,సీని యర్ జర్నలిస్ట్ కోటగిరి రాము,దీవెల రంగయ్య,భైరోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు, పేరసాని సందీప్,పేరసాని ప్రసాద్,సూధనపు కోటయ్య,భూక్య సీతా రాములు, గండు సాగర్,రైతులు,స్థానికు లు పాల్గొని నివాళులర్పించారు.

## కెప్టెన్ బంజర లో మహిళలకు ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిసర్పంచ్ అరెం అచ్చమ్మ, ఉప సర్పంచ్ కుంజ పవన్ కుమార్**

*కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:*

సంక్రాంతి, భోగి పండుగను పురస్కరించు కొని కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో బుధవారం మహిళలకు ముగ్గు ల పోటీలు నిర్వహించారు.సర్పంచ్ అరెం అచ్చమ్మ, ఉప సర్పంచ్ కుంజ పవన్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ అరెం రవి ముగ్గుల పోటీ లను ప్రారంభించారు.గ్రామంలోని మహిళ లు పెద్ద సంఖ్యలో పాల్గొని



రంగురంగుల తో కూడిన రంగవల్లులు వేసి తమ ప్రతిభ ను చాటి చెప్పారు.పోటీల్లో గెలుపొందిన మహిళలకు సర్పంచ్, ఉప సర్పంచ్ లుబహుమతులను ప్రధానం చేశారు.వారి ప్రతిభను ప్రశంసించారు. కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించిన పోటీల్లో మహిళలు విరివిగా పాల్గొని విజయవంతం చేసినందుకు వారికి సంక్రాంతి శుభాకాంక్షలు, ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు.

## నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత

*వైరా టౌన్ జనవరి 14 (ప్రభాతవార్త)*

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోలయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు సాయిబాబా మందిరంలో లయన్ మెంబర్ తిరుపతి శ్రీనివాసరావు చొరవతో కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతులు మీదుగా బుధవారం జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ, గత 12 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటూ లయన్స్ క్లబ్



సేవా కార్యక్రమాల్లో ముందుందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు గాయపడిన మహిళకు లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందించామని. అదే స్ఫూర్తితో ఎంతోమంది చదువుకు దూరమైన నిరుపేద విద్యార్థులను గతంలో కూడా ప్రభాకర్ రావు ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇదే స్ఫూర్తితో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్లబ్ కోశాధికారి గద్దెనీరజ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు కూడా ఈరోజు జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు. ప్రతి క్లబ్ సభ్యులు తమ తమ పెళ్లిరోజులు పుట్టినరోజులు సేవా కార్యక్రమాలకు సేవ ద్వారా అందించి అర్హులైన నిరుపేదలను అందర్నీ ఆదుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను మురళీకృష్ణ తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు, సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్, తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ ఆనందోత్సవాలతో జరుపుకోవాలీ

**మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి**

*వైరా టౌన్ జనవరి 14 (ప్రభాతవార్త)*

సంక్రాంతి పర్వదినాన ప్రతి ఒక్క కుటుంబంలో ఆనంద డోలికలు వర్ధిల్లాలని వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రవతి అన్నారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం హనుమాన్ బజార్ లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల



పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భాను చంద్రావతి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని అందరికీ దేవదేవుడు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రవికుమార్ మందరపు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## వట్టెవాగు జాతరలో గుడి మెలుగుడు వేడుక

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం గుడిమెలుగుడు పండుగ నిర్వహించారు. ఈనెల 28 నుండి వనదేవతల మహాజాతర ప్రారంభం కానుండగా దీనికి ప్రారంభ సూచకంగా ఈ గుడి మెలుగుడు వేడుకను నిర్వహించారు. జాతర సందర్భంగా తల్లులను గద్దెలకు తరలించే ముందు వనాన్ని తెచ్చి భద్రపరచి పూజించేందుకు ఏర్పాటు చేసిన గుడిపై ఆదివాసీ సాంప్రదాయరీతిలో వట్టెగడ్డిని గుట్టల నుండి పూజారులు, వడ్డెలు తరలించి కప్పడమే గుడిమెలుగుడు పండుగ. దీనికొరకు బుధవారం ముహూర్తం నిర్ణయించిన జాతర కమిటీ, పూజారుల కమిటీ ఆ వేడుకను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గతంలో జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జంపన్న గద్దె అనుకూలంగా లేదని అదే ప్రాంగణంలో మరో చోట బుధవారం పునఃప్రతిష్టించారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్ బుధవారం వట్టెవాగు జాతర ప్రాంగణాన్ని సందర్శించారు. తల్లుల గద్దెలను దర్శించుకొని వనదేవతలకు మొక్కుకున్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో ధనుర్మాస ఉత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే

*కేసముద్రం, జనవరి 14, ప్రభాతవా*



క్రేసముద్రంలోని వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం ధనుర్మాస ఉత్సవం నిర్వహించారు. శ్రీగోదా రంగనాథ స్వాముల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, సతీష్, దేవస్థాన ధర్మకర్తలు వోలం రాజేశ్వర్ రావు, కృష్ణమూర్తి, చిదురాల వసంతరావు,తేరాల సమ్మయ్య, అధ్యక్షులు వోలంమురళీ కోశాధికారి కోయగూరి యాకూబ్ రెడ్డి,సెక్రటరీ బచ్చు పరమేశ్వర్ ,బాణాల నాగరాజు శ్రీరాం సంతోష్ పోకల శ్రీనివాస్,కల్లెం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి,తరాల వీరేష్ యాదవ్, కత్తెరసాల శ్రీనివాస్, కాటం రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## గోపాలపురంలో క్రీడా పోటీలు

*కొత్తగూడ, జనవరి 14, ప్రభాత వార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని గోపాలపురం



గ్రామం లో గ్రామ సర్పంచ్ వట్టం శ్రీను బాబు ఉప సర్పంచ్ పిడబోయిన అశోక్ ఆధ్వర్యంలో గ్రామం లో మహిళలకు ముగ్గులు, తాడు గుంజుడు పోటీలు, యువతకు బాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. సర్పంచ్ వట్టం శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రజలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని అందరూ కలిసి సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు, ఆటలు పెట్టించి నట్టు చెప్పారు. గ్రామం లో భోగి రోజు ఆనందం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ని గ్రామస్తులు ఉద్యోగులు అభినందించారు.

## గూడూరులో భోగిమంటల సందడి

*గూడూరు, జనవరి 14, ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగ సంబురాల్లో భాగంగా బుధవారం భోగి వేడుకలను గూడూరులో జరుపుకున్నారు. ఈమేరకు ఆరోజు తెల్లవారుజామున్నే పలు చోట్ల భోగి మంటలు వెలిగించి సందడి చేసారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాల వారు భోగి మంటలు వెలిగించగా నెక్కొండ రోడ్డులోని సింధూర్‌మార్గ్‌లో ఆ ప్రాంత వాసులు భోగి మంలు వెలిగించి సాంప్రదాయ వేడుక నిర్వహించారు.

